

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

# అనంతపురం శ్రీ సత్యసాయి

శనివారం, 19 జూలై 2025

పేజీలు 17





## ఆదర్శ బస్టాండ్‌లో

# అన్నీ అవస్థలే!

**పోలీసుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా పార్కింగ్...**

కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశించిన మారని తీరు...

మెరుగవ్వని పారిశుధ్యం...

ఆ అధికారి తీరుతో గగ్గోలు పెడుతున్న బస్టాండ్ లోని షాపుల వ్యాపారులు.

**అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారయింది. ఇక్కడ అన్ని అవస్థలే. చీకటి పడితే చాలు అసాంఘిక శక్తులకు బస్టాండ్ అడ్డగా మారిపోతుంది. ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇక ఉదయం సమయంలో పార్కింగ్ విషయానికి వస్తే ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్క్ చేస్తున్నారు.**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్

అవుట్ పోస్ట్ పోలీసుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో కరవైంది. బస్టాండ్‌లో వాహనాలను పార్కు చేసి బయట లాడ్జిలకు వెళ్లి వస్తున్న పట్టించుకోవడం లేదు. అదే కాస్త అమాయకంగా కనిపిస్తూ తట పటాయించేవారు వాహనాలు పార్క్ చేస్తే మాత్రం ఇక్కడి అవుట్ పోస్ట్ సిబ్బంది.వెయ్యి రూపాయలకు తగ్గకుండా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుద్ధం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుంది. ఎక్కడ పారిశుధ్యం మెరుగుపడం లేదు. బస్టాండ్ షాపుల వద్ద పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేయడం వల్ల అంతో ఇంతో మేలు కానీ.. ఆవరణమంతా చెత్తాచెదారం మందు బాటిల్లతో నిండిపోయింది. ఆ అధికారి తీరుతో గగ్గోలు పెడుతున్న వ్యాపారులు..

మిగతా 4లో

## నాణ్యతలో రాజీ పడవద్దు ఎమ్మెల్యే



రామగిరి కేజీబీవీలో 1.60 కోట్లతో అదనపు భవనాల నిర్మాణానికి భూమిపూజ..

08

## కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా పనులు ఎలా ప్రారంభిస్తారు..

- కౌన్సిలర్ సూర్య గౌడ్..



- పుట్టపర్తి అభివృద్ధికి అందరి సహకారం తీసుకోవాలి : ఎమ్మెల్యే పల్లె సింధూర



### అనంతపురం నగరాభివృద్ధే

# లక్ష్యంగా పనిచేస్తున్నాం

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి**

**నగరంలోని 1వ డివిజన్ ఎర్రనేల కొట్టాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం నగరంలోని ఒకటవ వార్డు ఎర్రనేల కొట్టాల కాలనీలో సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను

మిగతా 03 ▸▸
















## విద్యుదాఘాతంతో మేస్త్రీ ఇస్మాయిల్ మృతి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని కోట ఏరియాలో నిర్మాణంలో ఉన్న మిద్దెపై విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బందువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ ఇస్మాయిల్ (35) రాయదుర్గం పట్టణంలో ఇంటినిర్మాణ పనులు చేస్తున్నారు. ఇంటికి ఆనుకుని విద్యుత్ స్థంబం ఉంది. మిద్దె పై ఫోన్లో మాట్లాడుతూ గమనించకుండా సమీపంలోనే ఉన్న 11 కేవీ విద్యుత్ తీగల వద్దకు వెళ్లాడు. విద్యుత్ షాక్ తగలడంతో మిద్దెపై నుండి కిందకు పడ్డాడు. గమనించిన కూలీలు హుటాహుటిన రాయదుర్గం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆర్బన్ పోలీసులు తెలిపారు.

## ఇంటింటికి కరపత్రాలు పంచుతున్న టిడిపి నాయకులు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల పరిధిలోని గుమ్మగట్ట మండలం తాళ్ళకెర గ్రామాలలో శుక్రవారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఆదేశాల మేరకు నాయకులు ఇంటింటికి కరపత్రాలు పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వారు ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వారు ప్రజలకు వివరించారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాలు అందరికీ సక్రమంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా వారు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, రామాంజనేయులు, దేవేంద్ర,టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర, జిల్లా కమిటీ ఎన్నిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా రాయల కొండయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏ ప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా పి శ్రీ రాములు, కోశాధికారిగా ఏ పోతులయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సాయి వరప్రసాద్, లీగల్ అడ్వైజర్ గా సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా వి గుర్రప్ప, రమణ, కార్యదర్శిగా వెంకటేశు, అమర్ యాదవ్, సాయి కార్యదర్శిగా నాగరాజు, కే గంగాధర్, రవికాంత్, ఈసీ సభ్యులుగా ఎస్ సత్యనారాయణ, అమర్నాథ్, యూసఫ్, జిల్లా కమిటీ అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చలపతి, కోశాధికారిగా తిరుపాలు, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, నరసింహులు, పీజీ నల్లప్ప, కార్యదర్శిగా శిరీషాల భాస్కర్, ఆర్ చంద్రశేఖర్, మహిళా కార్యదర్శిగా ఆషారాణి, సహాయ కార్యదర్శిగా పవన్ కుమార్, వెంకటనారాయణ, ఈసీ సభ్యులుగా నాగరాజు, శంకర, చెన్నకేశవ, ఓబులేసు, మనోహర్, సాంబశివరావు, ఆదినారాయణ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మెన్‌కు ఘన సన్మానం



**పామిడి, మేజర్ న్యూస్ :** పీ కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు (సొసైటీ) చైర్మన్ బొల్లు శ్రీనివాసరెడ్డిని పట్టణంలోని ఆనిమేటర్లు ఘనంగా సత్కరించారు. సహకార బ్యాంకు ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాలను మంజూరు చేసేం దుకు తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.








## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా పై విజిలెన్స్ అధికారుల విస్తృత దాడులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురము ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి అయిన. ప్రసాద్ వారి ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులతో కలసి విజిలెన్స్ అధికారులు శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిర మండలం,గ్రామము నందు శివాలయం దగ్గరలో వాహన తనిఖీ చేసి కర్నాటక రాష్ట్రమునకు అక్రమ రవాణా చేయుచున్న 235.35 క్వింటాళ్లు (455 సంచులు) పిడిఎస్ బియ్యముతో పాటు AP02-టిబి-3969 నెంబర్ గల అశోక్ లైలాండ్ వాహనమునులి జప్తు చేసి ఈసీ యాక్ట్ 1955 నిబంధనల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకొను నిమిత్తం శ్ ప్రసాద్, తహశీల్దారు కార్యాలయం, మడకశిర మండలం కి స్వాధీనపరచడం జరిగినది. తదుపరి నిందితులు కర్ణాటక రాష్ట్రానికి చెందిన (1) రాజశేఖర్, S/o.రంగనాథప్ప (డ్రైవరు), (2) బియ్యము యజమాని ఎనుమడి సేతురాం, పావగడ టౌన్ లపై మడకశిర పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయించడమైనది. ప్రభుత్వం ద్వారా ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంను అక్రమంగా సేకరించడం, నిల్వ ఉంచడం, ఇతర ప్రదేశాలకు తరలించి వ్యాపారం చేసే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోన బడతాయని . ప్రసాద్ హెచ్చరించారు. **అధికారులు:** సిఐ ఎస్. జమాల్ బాషబీ డిసిటిఓబి. సురేష్ కుమార్‌బీ ఆర్ఎస్డిటి ప్రసాద్, తహశీల్దారుకార్యాలయం, మడకశిర మండలం, సిబ్బంది.

## పోలింగ్ బూత్‌ల పరిశీలన



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పోలింగ్ బూతులను శుక్రవారం తహసీల్దార్ షర్మిల రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతులలోని సదుపాయాలు, సౌకర్యాల పై బీఎల్ ఓలతో ఆరా తీశారు. 1200 ఓటర్లకు పైగా ఉన్న పోలింగ్ బూతుల వివరాలు సేకరించారు. ముందుగా తహసీ ల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. ఓటర్లుకు అనువుగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. బూతులలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి రహిత సమాజ నిర్మూలనే లక్ష్యం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ క్షయ వ్యాధి రహిత సమాజ నిర్మూలనే లక్ష్యంగా చర్యలు చేపడుతుందని టీబీ సూపర్వైజర్ కుళ్లాయమ్మ తెలిపారు. పట్టణంలోని ప్రజా రవాణా సంస్థ ప్రాంగణంలో శుక్రవారం టి బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ కుల్లాయమ్మ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కార్మికులు క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షయ వ్యాధి వ్యాప్తిని నిరోధించడం, వ్యాధి వలన కలిగే మరణాలను నియంత్రించడం,2027 నాటికి దేశంలో క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రెండు వారాలపాటు దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు పట్టడం, ఛాతి నొప్పి, శ్వాస ఆడక పోవడం, ఆకలి లేకపోవడం, అలసట లాంటివి క్షయ వ్యాధి లక్షణాలుగా గుర్తు చేశారు. 60 ఏళ్ల వయస్సు, పోషకాహార లోపం, మధుమేహ వ్యాధిగ్రస్తులు, హెచ్ఐవి బాధితులు, ధూమపానం, మద్యపానం చేసేవారు, వ్యాధిగ్రస్తుల సంబంధీకులకు పై లక్షణాలు కనిపిస్తే క్షయ వ్యాధిగా గుర్తించి ప్రాథమిక పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీ.బీ లక్షణాలు లేకపోతే ఎక్స్ - రే టెస్ట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వ్యాధి నియంత్రణకు గ్రామస్థాయిలో సూక్ష్మస్థాయి కార్యాచరణ ప్రణాళికను తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి డిపో మేనేజర్ ఎస్. హంపన్న, సూపర్డెంట్ రమణమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, పట్టణ హెల్త్ అసిస్టెంట్లు ప్రసాదరావు, నిమ్మల వెంకటేశులు, సుమలత, అర్చన, డిపో కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ పరిశుభ్రతకు ప్రాధాన్యత

### - జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో పంచాయతీల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పేర్కొన్నారు. మండలం లోని వంకరాజు కాలువ పంచాయతీలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సంద ర్భంగా ఇంటింటి చెత్త సేకరణ, ఎస్ డబ్ల్యూపీసీ షెడ్డు నిర్వహణ, మంచినీటి ట్యాం కులను పరిశీలించారు. మంచినీటి సరఫరా, చెత్త సేకరణ, ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం ఏడు గంటల లోపు ఇంటింటి చెత్త సేకరించాలని గ్రీన్ అంబాసిడర్లకు సూచించారు. ఏడు గంటలలోపు చెత్త సేకరణ ఫోటోలను డీపీఆర్సీ యాప్లో పొందుపరచాలన్నారు. ఉదయాన్నే విధులకు హాజ రుకాని పంచాయతీ కార్యదర్శి రేఖకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బాసటగా..

### రాము కుటుంబానికి రూ.2.50 లక్షల అందించిన వడ్డెర నేతలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆలకుంట రాము అనే వ్యక్తికి శ్రీ వెంకటరమణస్వామి బోర్‌వెల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం బోర్‌వెల్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద మారెప్ప, ఉపాధ్యక్షులు దళవాయి వెంకటనారాయణలు బాధిత రాము కుటుంబానికి రూ.2.50 లక్షలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బోర్‌వెల్స్ వృత్తిపై ఆధారపడి రాము జీవించేవాడన్నారు. పని సమయంలో డస్ట్ (పౌడర్) వల్ల ఊపిరితిత్తులు పాడయ్యాయన్నారు. ఆపరేషన్‌కు రూ.50 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు సూచించారన్నారు. ఈ నేపథ్యంలో శ్రీవెంకటరమణస్వామి బోర్‌వెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ద మారెప్ప, ఉపాధ్యక్షులు దళవాయి వెంకటనారాయణల ఆధ్వర్యంలో సభ్యులందరూ తమవంతు సహకారంగా రూ.2.50 లక్షలను ఆలకుంట రాము కుటుంబ సభ్యులను అందజేశారు. ఆలకుంట రాము విషయంలో కూడా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన స్పందిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ఆ కుటుంబానికి అందేలా కృషి చేస్తామని హామీనిచ్చారని దళవాయి వెంకటనారాయణ తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ దళవాయి కదిరప్ప, ఆలకుంట కిశోర్, ఆలకుంట రవి, దళవాయి వెంకటేశ్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారు పేరు తెలుగుదేశం పార్టీ

### టిడిపి నాయకులు శరబన్న గౌడ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాల్యం శరబన్న గౌడ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం ఆయన సందర్భంగా మాల్యం గ్రామం నందు ఇంటింటికీ తిరిగి కరపత్రాలని పంపిణీ చేశారు. అనేక పథకాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శరబన్న గౌడ, ఎస్సీ సెల్ ఎల్లప్ప, జిలాన్ భాష, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం నగరాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం

▸▸ మొదటి పేజీ తరువాయి

వివరించారు. ప్రభుత్వ పనితీరు గురించి ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం నగరాన్ని అన్ని విధాల తీర్చి దిద్దుటకు కృషి చేస్తామని ముఖ్యంగా డ్రైనేజీ పనులు, రోడ్లు మంచినీటి సదుపాయాలు తదితర మౌలిక వసతుల కల్పన ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా మంత్రి నారాయణ తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మంత్రి తెలిపారు. పరిశ్రమల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నారని, అనంతపురంలో కియా ఏర్పాటువల్ల వేలాది మందికి ఉపాధి కలుగుతోందన్నారు. మున్సిపాల్టీల పరిధిలో ప్రతీ ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకారాలతో అనంతపురం నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే ఏడాది కాలంలోనే నగర ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో చూపించమన్నారు. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరించాలి..

### పేద ప్రజలను కాపాడండి.. కేంద్ర ప్రభుత్వానికి మొర..




**కూడేరు మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని పలు గ్రామాల పాఠశాల యందు శుక్రవారం ఆర్డిటి పోస్ట్ కార్డు ఉద్యమం ప్రోగ్రాంలో భాగంగా జల్లిపల్లి గ్రామం జడ్పీహై స్కూల్స్,కొరకోడు గ్రామం పాఠశాలలోనూ విద్యార్థుల చేత200పోస్ట్ కార్డులు,మన దేశ హోం మంత్రి అమిత్ షాకి ఆర్డిటి పరిరక్షణ జేఏసీ సమితి సభ్యులు ఆర్డిటిని పరిరక్షించుకుందాం అనే నినాదంతో జిల్లా మొత్తం ఒక లక్ష పోస్ట్ కార్డులను వ్రాయాలనే తలంపుతో అడ్వకేట్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి మండలం నుండి1600 పోస్ట్ కార్డులను రాయించుటలో భాగంగా 200 పోస్ట్ కార్డులను ఆర్డిటికీ ఎఫ్.సి. ఆర్.ఏ ను పునరుద్దించండి అనే నినాదంతో రిక్వెస్ట్ లెటర్ మన దేశ హోం మంత్రి అమిత్ షా కులెటర్ రూపకంగా విజ్ఞప్తులు చేస్తు వ్రాయించడం జరిగింది. ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్దించి పేద ప్రజలను కాపాడ వలసినదిగా కోరుచున్నాము, అని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కరట్లపల్లి రమణ సిబిటి. నారాయణపురం సిబిటి ముత్యాలు, జయపురం సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన పోలీసులకు ఘన సన్మానం

### వారు చేసిన సేవలు మరువలేనివి - ఎస్ఐ శివ, ఏఎస్ఐ రామదాసు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బదిలీపై వెళ్లిన పోలీసులకు ఎస్సై శివ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు, కానిస్టేబుల్ జనార్దన్ కు పూలమాలలు వేసి శాలువాలు కప్పి శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ, ఏఎస్ఐ రామదాసు మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు, పిసి జనార్ధన్ కు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఎనలేని సేవలు అందించారాని, వారు సేవలు మరువలేమని కొనియాడారు. హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు గత ఐదు సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామాలలో చిన్న చిన్న గొడవలు చేసుకుని పోలీస్ స్టేషన్ కి వస్తే వారికి నచ్చి చెప్పేవారని, అలాగే మండల కేంద్రంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకునేవాడని, అలాంటి వ్యక్తి బదిలీ కావడంతో మాకు ఎంతో బాధాకరమని తెలిపారు. బదిలీపై వెళ్లిన పోలీస్ స్టేషన్లో కూడా ఈ విధంగా మంచి పేరు తెచ్చుకోవాలని వారికి తెలిపారు. బెలుగుప్ప స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ బాల నరసింహులు పుట్టపర్తికి, అలాగే పిసి జనార్ధన్ ఉరవకొండకు బదిలీ పై వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివశంకర్ నాయక్, మల్లికార్జున, పోలీసులు నాగరాజు, నాగభూషణ, శివ, గణేష్, వెంకటేష్ నాయక్, మోహన్, జయసుధ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శ్రేయస్సు పునర్ధరణ ప్రణాళిక సదస్సుపై సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న ఏపిఎం, మండల సభ్యులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక రవితేజ మండల సమైక్య కార్యాలయం నందు శుక్రవారం మండల అధ్యక్షురాలు భాగ్యమ్మ అధ్యక్షతన గ్రామ సంఘ లీడర్లు గీతమ్మ శ్రావణి పాల్గొనగా ఏపిఎం సురేఖ ఆధ్వర్యంలో సంఘం సభ్యులతో గ్రామ శ్రేయస్సు పునర్ధారణ ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విపిఆర్పి సర్వేపై ట్రైనర్లు నారాయణప్ప, రామ ప్రభు, మంజునాథ, శివప్రసాద్ నాగమణి సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. విపిఆర్పి సర్వే ఉద్దేశం సంఘ సభ్యులకు ఎవరికైనా ప్రభుత్వం నుండి ఏ సంక్షేమ పథకం అందకపోతే వారిని గుర్తించి సంబంధించిన కార్యాలయంలో మండల సమైక్య ద్వారా తెలియపరచడం కోసం, మరియు సంఘ సభ్యులకు జీవనోపాధి మెరుగుపరచడం కోసం ప్రభుత్వం నుండి అవసరమైన రుణ సదపాయలను కల్పించే విధంగా మండల సమైక్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవగాహన కల్పించారు. సర్వే నిర్వహించి పైన కనపరిచిన అంశాలపై ఎవరై నా సభ్యులను గుర్తించి ఉంటే అక్టోబర్ 2వ తేదీన ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో గ్రామ సభలు పెట్టి గ్రామసభలో సంఘ సభ్యుల నడుమ గుర్తించిన సభ్యుల అంశాలను ఆమోదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మం 2030 వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకోండి

### - టీవీ సూపర్వైజర్ అశోక్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పిస్తే క్షయ వ్యాధిని (టిబి) అంతమొందించవచ్చని టివి సూపర్వైజర్ అశోక్ తెలిపారు. కనేకల్ మండల పరిధిలోని హనకనహళ్ గ్రామంలోని ప్రజలకు క్షయ వ్యాధిపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ట్యూబర్ క్యులోసిస్ అనే సూక్ష్మ క్రిమి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుంది. క్షయ వ్యాధి సోకిన తర్వాత వెంటనే చికిత్స తీసుకోకపోతే అతడి నుంచి మరి కొంతమందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉందన్నారు. సాధారణ వ్యక్తులు కన్నా హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఈ వ్యాధి భారిన పడతారని వ్యాధి సోకిన వెంటనే చికిత్స తీసుకోవాలన్నారు. వ్యాధి పట్ల రోగుల్లో అవగాహన ఉంటే వ్యాధిని అంతమొందించవచ్చని తెలిపారు. సకాలంలో చికిత్స పొందని పక్షంలో సాధారణ క్షయ మందులకు లొంగని మొండి క్షయ వ్యాధిగా మారుతుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు దీర్ఘకాలంగా దగ్గు రావడం, జ్వరం, బరువు తగ్గుట, ఆకలి లేకపోవడం, అలసట, శ్వాస ఆడక పోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం లాంటివి ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ అశోక్ తో పాటు వైద్యుల సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల సంబరాలు

**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మార్కెట్ యార్డు చైర్మన్ గా జక్కల చేరువు ప్రతాప్ ఎన్నికైన సందర్భంగా టిడిపి నాయకులు శుక్రవారం పట్టణంలోని గాంధీ కూడలిలో టపాసులు కాల్చి సంబరాలు చేశారు. అనంతరం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ప్రతాప్ కు నాయకులు భారీగా తరలివచ్చి పూలమాలలతో వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



మార్కెట్ యార్డు చైర్మన్ గా ఎన్నకైన ప్రతాప్ మాట్లాడుతూ తమ నమ్మకంతో నాకు చైర్మన్ పదవి ఇచ్చిన గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### హాజరుకానున్న డివిజన్ అభివృద్ధి అధికారి, మండల అధికారులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి డిఎల్‌డివో హాజరవుతున్నట్లు పంచాయతీరాజ్ పరిపాలన అధికారి బలరాం రావు ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా మండలంలో ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు హాజరవుతున్నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన సదస్సు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** బాలికలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్ల నిర్దేశిత వయస్సు దాటిన తరువాతే వారికి వివాహాలు చేయాలని, అలా కాకుండా నిర్దేశిత వయస్సు లోపు బాల్య వివాహాలు జరిపితే చట్టరీత్యా నేరమని చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు బోయ వెంకటేశులు, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి అరుణ తెలిపారు. శుక్రవారం మండలంలోని చాబాల అంగన్వాడీ కేంద్రంలో నిర్వాహకులు చంద్రమణి, సోమేశ్వరి, సరోజ, శశికళ ఆధ్వర్యంలో బాల్యవివాహాల కట్టడిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, ఉపాధ్యాయులు బి వెంకటేషులు గర్భవతులకు, మహిళలకు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు వారి ఆడబిడ్డలను ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించాలని గుర్తు చేశారు. అలా కాకుండా చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే వారి భవిష్యత్తుతోపాటు, మానసికంగా, ఆరోగ్యపరంగా ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటారని గుర్తు చేశారు. బాల్యంలో గర్భం దాల్చడంతో మృత శిశువు జన్మించడం, బిడ్డ పుట్టుకతో మృతి చెందడం, అనారోగ్యంతో శిశువు పుట్టడం లాంటి ఆందోళన పరిస్థితులు చోటు చేసుకుంటాయని తెలిపారు. బలవంతపు బాల్యవివాహాలను ప్రోత్సహించే తల్లిదండ్రులపై ఆడపిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌ను సంప్రదించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు వరలక్ష్మి, రాజేశ్వరి, నాగమ్మ, ప్రభావతి, కిషోర్ బాలికలు, బాలికల తల్లిదండ్రులు, గర్భవతులు పాల్గొన్నారు.

## గుమ్మఘట్ట మండల అధికారులను సన్మానించిన రాయదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్






**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మఘట్టలోని పలు శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉన్నతాధికారులను నూతనంగా ఎన్నికైన రాయదుర్గం పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఆయా కార్యాలయాలకు వెళ్లి మర్యాద పూర్వకముగా కలసి ఘనంగా సన్మానించారు. తొలుత గుమ్మఘట్ట మండలం ఎస్ఐ ఈశ్వరయ్య ఎమ్మార్వో రజాక్ వలి ఎంపీడీవో రామకృష్ణ లను శాలువాతో కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడుతున్న అధికారులను సన్మానించినట్లు తెలిపారు అలాగే గుమ్మఘట్ట క్రైస్తవులకు స్మశాన వాటిక కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం కేటాయింపు గురించి మరియు చర్చి స్థలాలకు సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్ల సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరినట్లు తెలిపారు.గుమ్మఘట్ట మండలం పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ మంజునాథ్, సెక్రటరీగా పాస్టర్ సుందర్ రాట్రెజరర్ పాస్టర్ థామస్ లను నియమించి నట్లు వారు తెలిపారు. గుమ్మగట్ట మండల ఎస్సై గుమ్మగట్ట పాస్టర్స్ అసో సియేషన్ కమిటీ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ జయచంద్రబాబు వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ జె.కిరణ్‌కుమార్ జనరల్ సెక్రెటరీప్రేమ్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ పాస్టర్ పౌలు ట్రెజరర్ పాస్టర్ ఆనంద్, పాస్టర్ సైలాస్, పాస్టర్ ప్రసాద్ మరియు గుమ్మఘట్ట పాస్టర్స్ పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## " సుపరిపాలనలో తొలి ఏడాది"లో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పథకాలను అందిస్తున్న తీరుపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. "సుపరిపాలనలో తొలి ఏడాది " కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 17వ వార్డులో శుక్రవారం ఆయన సుపరిపాలనలో చేపట్టిన పథకాల గురించి ప్రచురించిన కరపత్రాలను అందజేసి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలనలో ప్రభుత్వం అందజేసిన సామాజిక పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ, తల్లికివందనం తదితర పథకాలపై ఆయన లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందక పోతే, అలాంటి వారిని గుర్తించి వెంటనే పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, వార్డు ఇంచార్జి కరెన్న, మున్సిపల్ మాజీ వైస్ చేర్మెన్ కడ్డిపుడి మాబు, పొరాళు పురుషోత్తం, డాక్టర్ చెన్నవీర, జయంతి సురేష్, అబ్దుల్ గని, వేణు, వై. వెంకటేశులు, షబ్బీర్, దబ్బడి మంజునాథ, జిలాన్, ఆనంద్, కపిల్, కావలి రవి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను పరిశీలించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ



**యాడికి, మేజర్ న్యూస్. :** యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 4 సచివాలయంకు సంబంధించి 2023 నుండి 2025 వరకు గల రికార్డులను శుక్రవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు పరిశీలించారు. గర్భవతులు, పిల్లల వైద్య సేవలు గురించి ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సమావేశంలో గర్భవతులు, చిన్నపిల్లల నమోదులో ఉన్నటువంటి లోపాలను ఆన్లైన్లో సరి చేసుకొనుటకు తగు సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్ పిలను సమావేశపరిచి భవిష్యత్తులో తప్పులు జరగకుండా సకాలంలో గర్భవతులు, పిల్లల సేవలు ఆన్లైన్లో క్రమబద్ధీకరించుకోవాల్సిందిగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్ రెడ్డి డిపిఎమ్ఓ, కిషోర్ కుమార్ డిపిఓ, జరీనా ఎంఐఎస్ విభాగం నుండి, డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి, సిహెచ్ఓ జుబేదా సూపర్వైజర్లు రాంప్రసాద్ గౌడ్, శోభకుమారి, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటా : ఎమ్మెల్యే



**గుత్తి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కి కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గుత్తి మార్కెట్ యార్డు చైర్మన్ గా ఎన్నికైన జక్కలచేరువు ప్రతాప్, తొండపాడు సింగిల్ విండో సోసైటీ చైర్మన్ గా ఎన్నికైనా గొందిపల్లి నంద్యాల శివశంకర్ యాదవ్ లు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామిని మర్యాదపూర్వకంగా కలసి శాల్వలు కప్పి భారీ గజమాలతో శుక్రవారం గుంతకల్లు పార్టీ కార్యాలయంలో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన కులాలకు అతీతంగా పదవులు ఇస్తామన్నారు. అంతేకాకుండా పదవులు వచ్చిన చైర్మన్ లు రైతులకు అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరించే దశలో ముందుకు సాగాలన్నారు. పదవులు ఆశించి పదవులు రాని వారు నిరుస్తాహ పడకుండా పనిచేయాలని త్వరలో అందిరికి పదవులు వస్తాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బర్థివలి, అసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పల్లాసాంబ శివయాథవ్, నాయకులు రాజా, చిన్నరెడ్డి, యాదవ్ తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.







# ఆదర్శ బస్టాండ్‌లో అన్నీ అవస్థలే !

▸▸ మొదటి పేజీ తరువాయి

అవుట్ పోస్ట్ పోలీసుల పర్యవేక్షణ పూర్తి స్థాయిలో కరవైంది. బస్టాండ్ లో వాహనాలను పార్కు చేసి బయట లాడ్జిలకు వెళ్లి వస్తున్న పట్టించుకోవడం లేదు. అదే కాస్త అమాయకంగా కనిపిస్తూ తట పటాయించేవారు వాహనాలు పార్క్ చేస్తే మాత్రం ఇక్కడి అవుట్ పోస్ట్ సిబ్బంది వెయ్యి రూపాయలకు తగ్గకుండా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పారిశుద్ధం గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత బాగుంటుంది. ఎక్కడ పారిశుధ్యం మెరుగుపడం లేదు. బస్టాండ్ షాపుల వద్ద పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేయడం వల్ల అంతో ఇంతో మేలు కానీ.. ఆవరణమంతా చెత్తాచెదారం మందు బాటిల్లతో నిండిపోయింది. ఆ అధికారి తీరుతో గగ్గోలు పెడుతున్న వ్యాపారులు..

అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ లోని కీలక పదవిలో ఉన్న అధికారి సమీప బంధువుకు బస్టాండ్ ఎగ్జిట్ లో ఉన్న షాపు దక్కే విధంగా పావులు కలిపారు. అయితే షాపు ప్రారంభ సమయంలో ఐస్ మిల్క్ డైరీ మాత్రమే నిర్వహించాలని ఒప్పందం ఉంది. రోజులు గడిచే కొద్దీ అక్కడ మిగిలిన అన్ని రకాల తినుబండారాలు వస్తువులతో పాటు సీక్రెట్లు గుట్కాలు కూడా అమ్ముతుండడంతో బస్టాండ్ లోపల లక్షలకు లక్షలు పోసి వేలంలో షాపులు దక్కించుకున్న వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో కి రోల్ పోషిస్తున్న ఆ అధికారి కి ఎదురు చెప్పలేక లోలోనే మదన పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లోని వ్యాపారులను కాపాడేదెవ్వరో..?

### జిల్లా కలెక్టర్ ఆదేశించిన మెరుగవని పారిశుధ్యం..

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఇటీవల ఆకస్మికంగా అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ ను తనిఖీ చేశారు. ఆ సమయంలో పారిశుధ్య నిర్వహణ ఇతర అంశాలపై ఆయన బస్టాండ్ అధికారుల తీరును తీవ్రంగా తప్పు పట్టారు. ప్రతి షాపు వద్ద రెండు చెత్తబుట్టలు ఉండాలని, మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని, ఇతర అనేక విషయాల గురించి పలు ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్ పర్యటించిన ఒకటి రెండు వారాలు పరవాలేదు అనిపించినా.. తర్వాత మాత్రం తీరు మారలేదు.

# 24న శ్రీఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

### అమ్మవారి జయంతి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

### ఆలయ ధర్మకర్త కొత్త శరత్ ఆధ్వర్యంలో పోస్టర్ల విడుదల



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో కొండ దిగువున వెలసిన చేనేతల కులదైవం శ్రీ ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు విశ్వా వసు నామ సంవత్సరం ఆషాడ మాసం అమావాస్య జూలై 24వ తేదీన గురువారం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కొత్త శరత్ తెలిపారు. శుక్రవారం ఉరగాద్రి చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారి మూలమూర్తికి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి ఉత్సవాలకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొత్త శరత్ మాట్లాడుతూ ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉరగాద్రి చౌడేశ్వరి జయంతిని పురస్కరించుకొని వేద పండితులు వేకువ జామునే అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి పల్లకి సేవ వైభవంగా జరగనున్నట్లు చెప్పారు. అంతకుమునుపు మధ్యాహ్నం 12.30 గంటలకు యావన్మంది భక్తజనానికి అన్నదాన సంతర్పణ ఉండునని తెలిపారు. శ్రీ చౌడేశ్వరి జయంతిని పురస్కరించుకొని యావన్మంది భక్తులు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని అమ్మవారి కృపను పొందాలని ఆలయ చైర్మన్ కొత్త శరత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్కా ఎర్రి స్వామి, రెడ్డి ఆంజనేయులు, నిమ్మల ప్రసాద్, చిట్టా రఘు, కొత్త భాస్కర్, ఉట్టి నారాయణస్వామి, ఉట్టి ధనుంజయ, పోసా రామన్న, లచ్చి, ఆర్ సి ప్రసాద్, జంగల కిషోర్, ఆలయ అర్చకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి సమయంలో అందని వైద్యం








### సిబ్బంది కొరతతో అల్లాడుతున్న రోగులు

### పిల్లల డాక్టర్లను నియమించండి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రాత్రి ఆ అత్యవసర రాత్రి సమయాల్లో వైద్యం అందడం లేదని పలువురు పలువురు రోగులు ప్రజలు ఆరోపిస్తున్నారు. కనేకల్ మండల కేంద్రంలోని 30పడకల ప్రభుత్వ ఆసుపత్రికి నూతనంగా నిర్మించి గత తెలుగుదేశం పార్టీ హయాంలో కామినేని శ్రీనివాసులు మంత్రి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. కానీ ఆసుపత్రిలో గతంలో కంటే ఇప్పుడు రోగులు అధిక సంఖ్యలో వస్తున్నారు కానీ సిబ్బంది కొరత వలన రోగులు నానా ఇబ్బందులు పడాల్సి పరిస్థితి వచ్చింది. సీజనల్ వ్యాధులు వచ్చినప్పుడు చిన్నపిల్లలకు అధిక రోగాలు వస్తున్నాయి కానీ చిన్నపిల్లల డాక్టర్ లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రి ఆశ్రయించి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. అలాగే ఇద్దరు స్టాఫ్ నర్స్ ఖాళీగా ఉన్నాయి. ఒక హెడ్ నర్స్ పోస్ట్ ఖాళీగా ఉంది. రెండు జిడిఏ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీల వలన ఉన్న డాక్టర్ కైతేనేమి సిబ్బందికి అయితే నేమి అధిక ఒత్తిడి వలన రోగుల రద్దీ వలన విధులు నిర్వహించలేకపోతున్నామని పలువురు డాక్టర్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. డాక్టర్లు ఆస్పత్రిలో పనివేళలో పాటించకుండా ఇస్తానుసారంగా విధులకు హాజరవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పై అధికారులు డాక్టర్లకు సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన కానీ రాత్రి సమయాల్లో వైద్యం అందుబాటు లో లేదని ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయి సిబ్బంది నియమించి ప్రజలకు అత్యవసర రాత్రి సమయాల్లో కూడా మెరుగైన వైద్యం అందే లా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### డిపిఓపై రాజకీయ నాయకుల

# వ్యాఖ్యలు దారుణం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి ( డిపిఓ) పై పరుష పదజాలంతో రాజకీయ నాయకుల దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారి పైన ఆ ప్రజాస్వామిక వ్యాఖ్యలను చాలా అభ్యంతరకరమని,భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరు స్వేచ్ఛ యుత వాతావరణం లో పనిచేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 'సూర్య' కథనానికి స్పందన..

### – సత్యసాయి పైప్‌లైన్‌కు మరమ్మతులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక విద్యాశాఖ కార్యాలయం వెనుక వైపు న వృథాగా పోతున్న సత్యసాయి తాగునీటి పైపు లైన్లు ఆ మరమ్మతులకు నోచుకుంది. నీరంతా గుంతల్లోకి వెళ్లి దోమ లకు నిలయంగా మారాయి. సమస్యపై శు క్రవారం నేటి దినపత్రిక సూర్య ప్రచురిం చడం జరిగింది. వెంటనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. దీంతో పైప్ లైన్ లీకేజ్ కు అడ్డుకట్ట వేసినట్లు అయింది. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన సూర్య దిన పత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చెత్త సేకరణలో కమిషనర్



తాడిపత్రి, మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికు లు సమ్మె లో ఉన్నందువలన పట్టణంలో పలుచోట్ల చేత సేకరణ నిలిచిపోయింది. ఈ సందర్భంగా పట్టణంలోని 21వ వార్డ్ టైర్స్ కాలనీ నందు కమిషనర్ శివరామకృష్ణ, కౌన్సిలర్ టి హుస్సేన్ భాష కలిసి గురువారం చేత్త సేకరణ కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత చాలా అవసరమని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరుబయట మధ్యాహ్న భోజనం అవస్థల్లో విద్యార్థులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వరంగా ఉంది. అయితే భోజనం సంగతి ఎలా ఉన్నా ఎండ వేడిమి కి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. భోజనం ఒంటి గంట సమయంలో విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందని, అది తినడానికి సరియైన సౌకర్యం లేకపోవడం తో మట్టి పైన కూర్చొని విద్యార్థులు తినాల్సిన దుస్థితి నెలకొంది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేల పైన కూర్చుని విద్యార్థులు భోజనం చేస్తున్నారు. వీరికి భోజనం చేయ డానికి సరియైన సౌకర్యాలు ఏమి కారణంగా విద్యార్థులంతా పాఠశాల ఆవరణలో మట్టిలో కూర్చొని తినాల్సి వస్తుంది. పాఠశాల ఆవరణలో రూములు నిర్మించి వసతి కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా స్థానిక ఆశ్రమ పాఠశాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది. దీంతో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పిస్తామని మాటలు చెబుతున్నారు. తప్ప ఆచరణలో అమలుపరిచింది శూన్యంగా ఉందని, ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు భోజనం చేయడానికి ప్రత్యేక వసతి రూములు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో పేదల బతుకులను మార్చిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఆర్డిటి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు పోస్ట్ కార్డులను పంపాలని ఉమ్మడి అనంతపురం జిల్లా లో 63 ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్ కార్డుల ఈ నెల 26 తేదీ వరకు ఆర్డీటీ అభిమానులు, విద్యార్థులు నిర్వహించే ఉద్యమం లో భాగంగా రాప్తాడు మండలంలో విధ్యార్థులు పోస్ట్ కార్డ్స్ రాసి వాటిని తీసుకొని ప్రదర్శన ద్వారా పోస్ట్ బాక్స్ వరకు వెళ్లి విద్యార్థులు పోస్ట్ కార్డ్స్ ను పోస్ట్ బాక్స్ లో వేశారు. విధ్యార్థులు మాట్లాడుతూ విద్యా రంగానికి ఆర్డీటీ సహాయం అందించడం లో ఆర్డీటీ పాత్ర ఎంతో కీలకమని, పాఠశాల లో కూడా స్వయరక్షణ లోబగంగా కరాటే, యోగా, మొదటి అంశాలు ఉ చితంగా శిక్షణ ఇచ్చారని తెలిపారు. కరోనా సమయంలో మాస్కులు శానిటైజర్లు ఇతర మౌళిక సౌకర్యాలు కల్పించారని బాలికలు చెప్పారు, ఆర్డీటీ కోసం లక్ష పోస్ట్ కార్డ్స్ ఉద్యమం లో జిల్లా లోని విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాప్తాడు ఆర్డీటీ అభిమానుల సంఘం నాయకులు రాచానపల్లి సుబ్రహ్మణ్యం, అంజినేయులు, మన్నీల గోపాల్, తేజ, వెంకటరాముడు, వరిమడుగు వికర్ణ, న్యాయవాది ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.




# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోండి..

### – జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్ : జనవరి 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పిలుపునిచ్చారు. శు క్రవారం కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్వో విజయసారధితో కలసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ 2026 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చునన్నారు. అదే సమయంలో మృతి చెందిన వ్యక్తులు, గ్రామం వదిలి శాశ్వతంగా వలస వెళ్లిన వారు, ఒకే వ్యక్తి పేరు రెండు సార్లు నమోదు అయిన వారి పేర్లు ఓటర్ జాబితా నుండి తొలగించబడతాయన్నారు. అలాగే ఓటర్ల పేర్లు, వయస్సు లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు జరిగి ఉన్నవారికి ఓటరు సవరణ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తుందన్నారు. ఈ పనుల నిర్వహణ కోసం మొత్తం 1576 మంది బూత్ లెవెల్ అధికారులను నియమించామన్నారు. ఒక్కో నియోజక వర్గం వారిగా ఒకరిని ఎంపిక చేసి మొత్తం ఆరు నియోజకవర్గాలకు ఆరు మంది బిఎల్వోలను ఎంపిక చేసి ఢిల్లీలో వారికి తగిన శిక్షణ ఇచ్చారన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పులు వంటి అంశాలపై నియోజకవర్గాల్లో మీ స్థాయిలో సమావేశాలు నిర్వహిం చాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సంబంధిత అధికారులు నియోజకవర్గాల వారీగా దరఖాస్తులు స్వీకరిస్తూ ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి అర్హులైన ఓటర్లను నమోదు చేస్తున్నారని, ఓటర్ల జాబితాలో ఏవైనా మార్పులు, సవరణలు అవసరమైతే సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### నూతన అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏర్పాటుకు

# భవనాలను పరిశీలించిన డిసిఒ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలో నూతన అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు రావడంతో, పాఠశాల ఏర్పాటుకు అనువైన భవనాల పరిశీలనలో డిసిఒ కే. జయలక్ష్మి నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే గురు వారం రాప్తాడు మండలం మారూరు గ్రామంలోని బీసీ బాలికల వసతి గృహ భవనాలను డీసీఓ జయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలు పరిమిత సంఖ్యలో ఉండడంతో.... ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉండడంతో... మరింత మంది పేద విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘాలు గత నాలుగైదు సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ... ఏడాది నూతన పాఠశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది అన్నారు. క్రమంలోనే అనేక భవనాలు పరిశీలిస్తున్నామని, మారూరులో కూడా బిసి వసతి గృహంలోని భవనాలు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించి, ఎంతమంది విద్యార్థులకు తరగతి గదులు, వంట హాలు, వసతి గదులు ఉన్నాయి, అనే వివరాలను నమోదు చేసుకొని ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు. నూతన పాఠశాల ఏర్పాటుతో వందలాది మంది పేద విద్యార్థులకు ఉచిత నాణ్యమైన విద్య, కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, నేరమెట్ల ఎల్లన్న, మాదిగ విద్యార్థి సంఘా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, వరప్రసాద్, అప్ప జిల్లా అధ్యక్షులు బంగి ఓబుళపతి,ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర నాయకులు మీనుగ రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు మరురు వంశీకృష్ణ, ఎమ్మార్పీఎస్ లీడర్ బడిగిరాజు, ఎర్రగుంట్లగంగాధర్, డి సి ఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల అసెంబ్లీ నియోజకవర్గం గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో రివిజన్లో భాగంగా క్లెయిమ్స్, అబ్ జెక్షన్స్ రాష్ట్ర ఎన్నికల కమీషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం సమావేశం నిర్వహించినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఓటరు నమోదు అధికారి కె. మల్లికార్జునుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని పోలింగ్ బూతులలో, 1200 ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ స్టేషన్ విభజన, నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాటు గురుంచి వివిధ రాజకీయ పార్టీలతో చర్చించినట్లు తెలియజేశారు. ఒకే లోకేషన్ 4 లేదా 5కు మించి వున్న పోలింగ్ స్టేషన్లను కొత్త లొకేషన్స్ మార్చుట గురించి వివరించారు. క్లెయిమ్స్ "ఫారం 6, 7, 8 చేయు విషయంలపై చర్చించడం జరిగింది. నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిదులతో సమీక్ష సమావేశంను నిర్వహించామని తెలియజేశారు. ఈ సమావేశంలో శింగనమల తహాశీల్దార్ శేషారెడ్డి, టిడిపి నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డి, యం. ఆదినారాయణ, బండి పరుశురాముడు, బిజేపి నాయకులు బొమ్మన ఓబిరెడ్డి,వైసిపి నాయకులు ఎన్ వీ నారాయణ,నీలం భాస్కర్ ,జనసేన పార్టీ నాయకులు హరి , వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోపేపల్లి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### – హాజరుకానున్న మాజీ మంత్రి పల్లె, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలోని గోపేపల్లి పంచాయతీ లో నేడు మాజీ మంత్రి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి కవితమ్మ హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పంచాయతీ పరిధిలోని రాగానిపల్లి గ్రామంలో కార్యక్రమం ప్రారంభమవుతుందని, అక్కడ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని మండల కన్వీనర్ మైలే శంకర్ పిలుపునిచ్చారు.

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జన సురక్ష అవగాహన

కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఎగువ పల్లి గ్రామంలో శుక్రవారం ఏపీఎం శారదా రెడ్డి సూచన మేరకు జన సురక్ష జన సురక్ష ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ అనంత బాబు , కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అన్సారి మాట్లాడుతూ అర్హత కలిగిన పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రీమియం 20 రూపాయలు మాత్రమే ప్రమాదవశాత్తు మరణిస్తే క్లైమ్ అమౌంట్ నామినీకి రెండు లక్షల రూపాయలు వస్తుం దని, అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి యో జన ప్రీమియం సంవత్సరానికి 436 రూ పాయలు మాత్రమేనని, 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు వారు అర్హు లు. సాధారణ మరణం జరిగిన నామినికి రెండు లక్షల రూపాయలు చెల్లి స్తారని తెలి యజేశారు తెలియజేశారు. ఈకార్యక్రమం లో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి, కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అన్సారి , యానిమేటర్ అదెప్ప ,రైతులు ,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# థాంక్యూ సీఎం సార్.. థాంక్యూ సునీతా మేడం..!!

**-విద్యార్థులు దేశాభివృద్ధికి తోడ్పడాలి...**
**-ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**



రామగిరి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకెళ్తోంది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో కస్తూరి బాలికల పాఠశాలలో మరియు జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , పరిటాల సునీతమ్మ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నప్పటికీ అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేసినందుకు థాంక్యూ సీఎం సార్... థాంక్యూ లోకేష్ సార్ ...థాంక్యూ సునీత మేడం .అంటూ కేరింతలతో, ఆనందోత్సాహాలతో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. తమ సంతోషాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తో విద్యార్థులు పంచుకున్నారు. ఈ సన్నివేశం చూడడానికి ఎంతో చూడముచ్చటగా ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకై, విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకొని దేశానికి మంచి పేరు తీసుకురావాలని అదే తాను ఆకాంక్షిస్తున్నట్లు ఆమె విద్యార్థులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పాఠశాల ఎస్ఓ సౌమ్యలత పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వేగం పుంజుకోవాలి

**-పార్టీ ఆదేశాల్ని మనం పాటించి తీరాల్సిందే**
**-ఆత్మకూరు మండల టిడిపి నాయకులతో పరిటాల శ్రీరామ్**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వేగం పుంజుకోవాలని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కే.ఎస్.ఎస్, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎంతవరకు వచ్చిందన్నది.. పోలింగ్ బూత్ ల వారీగా ఆయన వివరించారు. చాలా చోట్ల తక్కువగా నమోదు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశం ఏదైనా సరే మనం పాటించి తీరాలన్నారు. ఇక్కడ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా మనం ప్రజల్లోకి వెళ్లేందుకు ఒక మంచి అవకాశం అని.. ఇంకా ప్రజలకు ఏమైనా చేయాలన్నది తెలుసుకోవచ్చన్నారు. ( ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువు లోపు టార్గెట్ చేరుకోవాలని సూచించారు.

# చంద్రబాబు హయాంలోనే మైనార్టీల అభివృద్ధి



**4వ వార్డులో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని 4వ వార్డు బూత్ కన్వీనర్ జుబేర్ వార్డులో గల వారపు సంత, జామియా మసీదు వీధి ఏరియాలలో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలన పై ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందాయ, లేదా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్న, పథకాలు రాకున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా, డైరెక్టర్ నబీరసూల్, సుబహాన్, అల్లాబకష్, రహంతుల్లా, ఇబ్రాహీంసాబ్, అమానుల్లాతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే కూటమి ధ్యేయం

**- బోరు, డ్రైనేజ్, వాటర్ సొంపు పునరుద్ధరణకు చర్యలు**
**- మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చర్యలు చేపట్టినట్లు కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా మరమ్మత్తుల్లేకుండా నిరుపయోగంగా మారిన మంచినీటి బోరు, అలాగే నాలుగు సంవత్సరాలుగా పూడిపోయి పని చేయని డ్రైనేజ్ వ్యవస్థలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించే పనులు శుక్రవారం ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది గత కొన్ని సంవత్సరాలుగా వినియోగించని వాటర్ సొంపు పరిస్థితిని హరీష్ బాబు కి వివరించారు. దీనిపై హరీష్ బాబు వెంటనే స్పందిస్తూ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ ద్వారా సంప్రదించి, నిరుపయోగంగా మారిన వాటర్ సొంపును తక్షణమే మరమ్మతు చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% ఇన్నేళ్లుగా ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిన పాత పాలనను వెనక్కు నెట్టి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజాప్రయోజనాలపై దృష్టి పెట్టింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో మేము చేపట్టిన ఈ చర్యలతో ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలకు శ్రీకారం చుట్టినట్లయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్ర నాయక్, డా. మాధవి, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు ఓబ్లేష్, బిజెపి నాయకులు శ్యామరావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, లక్ష్మీనారాయణ, జూటూర్ వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలసముద్రంలో "సుపరిపాలన తొలి అడుగు"



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను మండల పరిధిలోని పాలసముద్రంలో నిర్వహించడం జరిగింది. పాలసముద్రం గ్రామ పంచాయతీ లో బూతు నెంబర్ 197, 198 మిషన్ తాండా, పాలసముద్రం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాలసముద్రం సింగిల్విండో ఛైర్మన్ బెల్లాల చెరువు చంద్ర, బిఏ మనోహర్, యూనిట్ సభ్యుడు మూర్తి, హరీష్ రెడ్డి, ఈడిగ కిష్ట, గంగాధర, ఇర్షాద్, నరసింహా, శ్రీనివాసులు, సుధాకర్, మల్లి(బూత్ కో కన్వీనర్), అక్కల నాయక్, లక్ష్మి నారాయణ, నారాయణ ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన పరిపాలన గురించి అవగాహన కల్పించారు. సంక్షేమ అభివృద్ధిని వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొన్నారు.

# యూరియా నీరు తాగి 27 మేకలు మృతి..

**దాదాపుగా మూడు లక్షలు నష్టం..**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన హరిజన గంగన్న హరిజన పెద్దన్న శుక్రవారం తమ మేకలను మేపులకు తీసుకెళ్లినప్పుడు పొలాలలో యూరియా వాటర్ కలిపి ఉన్న నీటి తొట్టెలోని నీటిని తాగడం వల్ల 27 మేకలు చనిపోయినట్లు రామగిరి వెటర్నరీ డాక్టర్ డి మౌలాలి భాష తెలిపారు. సమాచారం అందుకున్న రామగిరి వెటర్నరీ డాక్టర్ హుటాహుటిగా వెళ్లినప్పటికీ కూడా అప్పటికే 27 మేకలు చనిపోయినట్లు తెలిపారు. మొత్తం 32 మేకలలో 27 మేకలు చనిపోయాయి మిగిలిన ఐదు మేకలకు చికిత్స చేశామని అవి కోలుకుంటున్నాయి అని ఆయన తెలిపారు. ఈ విచార సంఘటన వల్ల మేకల కాపరికి దాదాపుగా మూడు లక్షలు దాక నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. అలాగే చనిపోయిన మేకలకు పోస్ట్ మార్టం నిర్వహించి ఆ నివేదికను పై అధికారులకు పంపినట్లు వెటర్నరీ డాక్టర్ మౌలాలి భాష తెలిపారు. మేకల కాపరి మాట్లాడుతూ ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఎల్ మనోహర్, నాగార్జున ,జ్యోతి పాల్గొన్నారు.

# ఉచిత కందులను సద్వినియోగం చేసుకోండి




**రాప్తాడు మేజర్ న్యూస్:** ఉచిత కందుల పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తెదేపా నాయకులు పంపు కొండప్ప, దగ్గుపాటి శ్రీనివాసులు, కేశవ , గోపాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మరూరు గ్రామంలోవ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా కందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అనుకూల పరిస్థితులు వర్షాలు కురవలేదని చాలామంది వర్షాలు పడక వేరుశనగ పంట సాగు చేయలేదని ప్రభుత్వం ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఉచితంగా కందులను పంపిణీ చేస్తోందని అన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపాల్ ,వీర్నారప్ప ,వెంకటేష్, నాగరాజు , సూరి ఉమాపతి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు .

# ముందుంటాం, కష్టకాలంలో అండగా ఉంటాం

**- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తమ వంతు సహకారం అందించేందుకు మంత్రి సత్తి కుమార్ యాదవ్ ముందుంటారని హరీష్ బాబు పేర్కొన్నారు. ఇటీవల మంత్రి నిర్వహించిన పాదయాత్రలో భాగంగా కంచు కొమ్మల సరోజ అనే మహిళ మంత్రి ని కలిసి తన ఆరోగ్య సమస్యను విన్నవించింది. తాను హార్ట్ పేషెంట్ అని, ఇటీవల హార్ట్‌కు స్టంట్ వేయించినట్లు ఆమె తెలియజేసింది. ప్రస్తుతం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో ప్రతినిత్యం తీసుకోవలసిన మందులు కొనడం చాలా కష్టంగా మారిందని మీరే ఆదుకోవాలని విన్నవించారు. శుక్రవారం హరీష్ బాబు, బిజెపి నాయకులు కుంచెపు నారప్ప, రవి, లు ధర్మవరం మంత్రి కార్యాలయంలో ఆమె ఆరోగ్యానికి అవసరమైన మందులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలు సరోజ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## గొంగిటిపల్లి ముత్యాలమ్మకు పూజలు

### – ముత్యాలమ్మకు పూజలు చేస్తే వర్షం కురుస్తుందని గ్రామస్తులు విశ్వాసం



లేపాక్షి,మేజర్ న్యూస్: లేపాక్షి పంచాయతీ గొంగిటిపల్లి గ్రామంలో వెలిసిన ముత్యాలమ్మ అమ్మవారికి శుక్రవారం ఆషాఢ మాసం ను పురస్కరించుకొని గ్రామస్తులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరణ గావించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొద టగా అమ్మవారికి అభిషేకం, అర్చనలు తీర్థ ప్రసాద వినియోగం, మహా మంగళ హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదేవి ధంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు మాట్లాడుతూ కరువు కాటకాలు నుండి ప్రజలను రక్షించాలని, వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు,ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ ఆదేశాల మేరకు పుట్టపర్తి పరిధి లోని ఎనుముల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని శ్రీ డొక్కా సీతమ్మ గారి మధ్యాహ్న భోజన పథకాన్ని శుక్రవారం పరిశీలించారు. దళిత మోర్చా ఆధ్వర్యంలో విద్యార్థుల ని భోజన సదుపాయాలను, నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ గారి పథకం ద్వారా విద్యార్థుల కి నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడం కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు .పాఠశాల సిబ్బంది తో విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ పుట్టపర్తి యస్ సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ , యస్ సీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివ కుమార్ ,రాష్ట్ర కళ్ళు గీత కార్మిక కన్వీనర్ హరి కృష్ణ గౌడ్ ,పుట్టపర్తి పట్టణ మాజీ అధ్యక్షులు సోకే రామాంజినేయులు , పుట్టపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ నాయక్ , బుక్కపట్నం మండల ప్రధాన కార్యదర్శి ఆవుల విష్ణు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏఐ భారత్ ఉత్సవ్‌లో పాల్గొన్న డాక్టర్ సివి మదన్ కుమార్



కదిరి, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నందు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఏఐ భారత్ ఉత్సవ్ 2025 కార్యక్రమంలో ఏపీ ప్రైవేట్ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్, మాజీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, కదిరి పట్టణానికి చెందిన డాక్టర్ సి వి మదన్ కుమార్ పాల్గొన్నారు. తో పాటు ప్రముఖ వ్యక్తులైన ఏఐ శాస్త్రవేత్త ఈజీ రాజన్, చైర్మన్ డెరిక్ జోష్, వ్యవస్థాపకులు చుట్టూరా డాక్టర్ శ్రీనివాస్ పద్మనాభుని, సిబిఐ మాజీ జెడి వివి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ జడ్జ్ మాలాద్రి తదితరులు పాల్గొ నడం జరిగింది. సమావేశంలో భారతదేశాన్ని ఏఐ మార్కెట్ స్థలంలో నెంబర్వన్ గా ఉంటుందని, అంతేకాకుండా భారతదేశం మూడో కన్ను ఏంజెటిక్ ద్వారా తెరుచుకుంటుందని తెలియ జేశారు. హైదరాబాద్ లో జరగబోయే భారత్ 2025 లో మాతో చేరండి మన దేశం యొక్క ఏఐ పరిణా మాన్ని నడిపించే శక్తి శాలి శక్తులను సాంకేతిక అలాగే మన అందరి భవిష్యత్తును రూపొందించే టీం లను అన్వేషిద్దామని పేర్కొన్నారు. డాక్టర్ సి వి మదన్ కుమార్ మాట్లాడుతూ టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని జబ్బు యొక్క నిర్ధారణలో ముఖ్యంగా గుండెపోటును త్వరితగతిన గుర్తించడానికి, క్యాన్సర్ ను త్వరగా కనుగొన్నందుకు శరీరంలో దీము చేరడానికి త్వరగా అనుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది డాక్టర్లకు ప్రత్యామ్నాయం కాదు డాక్టర్లకు వ్యాధి నిర్ధారణలో వ్యాధి చికిత్సల్లో పేషంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎంతో గాను ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి, ప్రముఖ వ్యక్తులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి దాడిలో రైతుకు తీవ్ర గాయాలు

### – పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



గుడిబండ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎస్, రాయపురం గ్రామానికి చెందిన రైతు బూత్ రాజు శుక్రవారం తన పొలంలో పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో రైతు భూతరాజుపై ఎలుగుబంటి దాడి చేయడంతో రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గాయపడిన రైతును స్థానిక గ్రామ ప్రజలు 108 వాహనం ద్వారా మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బూత్ రాజును పరామర్శించి, మెరుగైన చికిత్స అందించాలని ఆయన డాక్టర్లకు సూచించారు, మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీలో పాల్గొన్న వైసిపి నాయకులు..



మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండలం బుల్లసముద్రం,చత్రం పంచాయతీలలో శుక్రవారం రోజు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం వైసిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను సరిగా నెరవేర్చలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు.బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మరియు గ్రామస్థాయిలో వైఎస్ఆర్సిపి పార్టీ ని బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు అదేవిధంగా ప్రతి పంచాయతీలోనూ కమిటీలను ఏర్పాటు చేసుకొని పార్టీ బలోపేతం చేసుకోవాలని ఈ కమిటీలలో కార్యకర్తకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారిని చైతన్య పరచాలని నాయకులకు సూచించారు ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఎస్.ఎల్.ఈరలక్కప్ప, ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్గనైజేషన్ కమిటీ పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ మధుమతిరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ,లీల,రాష్ట్ర సెక్రెటరీ భారతిరెడ్డి,రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి లింగారెడ్డి,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సుధీర్ రెడ్డిలు స్థానిక నాయకులు,,మాజీ మంత్రి నర్సెగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,వక్కలిగా అనుబంధ విభాగాల అధ్యక్షులు రంగేగౌడ్,జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, జడ్పిటీసీలు,అనంతరాజు, భూతరాజు,మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత, సత్యనారాయణ, పట్టణ కన్వీనర్, సతీష్, మడకశిర నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, అధ్యక్షులు సికిందర్,బూత్ కమిటీల అధ్యక్షులు మల్లికార్జున,వాణిజ్య విభాగం అధ్యక్షులు సుధాకర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, నరసింహ మంజునాథ్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తనయుడు జయరాజ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పద్మ హనుమంతు, కౌన్సిలర్లు అన్సర్ ఖాన్, శీన,జనరల్ సెక్రెటరీ అంజలి,సర్పంచులు కరియన్న, హనుమంతప్ప, మిగతా సర్పంచులు ఎంపీటీసీలు, సి.కొడిగేపల్లి సురేష్ రెడ్డి, నాగభూషణ్, రెడ్డి, ఆర్,అనంతపురం తిమ్మప్ప, టీడీపల్లి రంగనాథ్, నాయకులు కంటిపురం నాగార్జున మంజునాథ్, జకేపల్లి హరి, గౌడ, రవిచంద్ర నాగరాజు, ఉపిడిపల్లి, వెంకటేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



చిలమత్తూరు, మేజర్ న్యూస్: చిలమత్తూరు మండలం పదవ క్లస్టర్ లోని 18 కన్వీనర్ 231 బూత్ కన్వీనర్ జి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ వీధి నందు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, కరపత్రాలను అందజేశారు. ఇందులో తల్లికి వందనం, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, వృద్ధులకు వికలాంగులకు 4000, 10,000, 15000 పింఛన్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించినట్లు తెలిపా రు. కార్యక్రమంలో కో క్లస్టర్ రంగప్ప , నాగరాజు, గొల్ల నరసింహారెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సమన్వయకర్త బిఎస్ మక్బూల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

### – మండల వైసీపీ నాయకులు

తలుపుల, మేజర్ న్యూస్: నల్లచెరువు మండల జడ్పిటిసి విశ్వనాథ్ రెడ్డి వైసీపీ కదిరి నియోజకవర్గ సమన్వయ కర్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం శోచనీయమని మండల వైసీపీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిబద్ధతతో ముందుకు సాగుతుందని తమ వ్యక్తిగ త కక్షలు మానుకొని ఇలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సరికాదన్నారు. మీరు జెడ్పిటిసి ఫ్యాన్ గుర్తు తో గెలిచారని అలాంటివారు ఇలా సోషల్ మీడియా లో వేదిక చేసుకొని మాట్లాడటం దుర్మార్గమైన చర్య అన్నారు. నల్ల చెరువు మండలం లో మీ సత్తా ఏంటో ప్రజలందరికీ తెలుసన్నారు. రాబోయే రోజు ల్లో కదిరి ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి సైనికులు గా పనిచేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ మహమ్మద్, అహ్మద్ ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్, చిన్న కృష్ణారెడ్డి, ఎర్రమారెడ్డి, మౌలాలి, రామయ్య, జయరాములు, ఉత్త రెడ్డి, సంతోష్ రెడ్డి, హరి, మురళి కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా పంచాయతీ అధికారిని దుర్భాషలాడిన వారిపై చర్యలు తీసుకోవాలి



తలుపుల, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పంచాయతీ అధికారిపై దుర్భసలాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ నందు ఎంపీడీవో నసీమాకు పంచా యతీ, సచివాలయ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచా యతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల రాజకీయ వేధింపులు ఆపాలని, జిల్లా స్థాయి అధికారి పట్ల రాజకీ య నాయకులు తమ ఇష్టానుసారంగా మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓ జిల్లా స్థాయి అధి కారి పై అలా ప్రవర్తిస్తూ ఉంటే మండలాల్లో పనిచేస్తున్న వారికి ఎలా ఉంటుందో ప్రజ లు అర్థం చేసుకోవ చ్చన్నారు. ఉద్యోగు లపట్ల అసభ్య పదజా లంతో మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించి ముసుముందు ఇలాంటివి పునరా వృతం కాకుండా చూడాలని మండల పంచాయతీ కార్య దర్శిల సంఘం డిమాం డ్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆహార అలవాట్లపై అవగాహన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య 28వ సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం హిందూపురం డిబి కాలనీలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు చిన్నారుల ఆహార అలవాట్ల గూర్చి శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయినుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు సమాఖ్య అధ్యక్షులు కార్యక్రమం కోఆర్డినేటర్ హిందూపురం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్ చిన్న పిల్లల వైద్యులు డా కె కేశవులు, స్థానిక సీనియర్ చిన్న పిల్లల వైద్యులు సమాఖ్య కార్యదర్శి, చిన్నపిల్లల వైద్యులు డా రామచంద్ర రావు సీనియర్ చిన్న పిల్లల వైద్యులు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల ఆరోగ్యానికి ఇంటిలో అమ్మ చేసిన ఆహారం మాత్రమే భుజించడం. ఆరోగ్యానికి హానికరమైన రంగు, రుచి, వాసన ఇచ్చే కెమికల్స్ వున్న ఆహారం శీతల పానీయాలు, అధిక మోతాదులో షుగర్ కలిపి వున్న పళ్ళ రసాలు (పండ్లు తినాలి) అధిక క్రొవ్వు, ఉప్పు, టీపి వున్న జంక్ ఆహారానికి దూరంగా ఉండడం, నిత్యం ఒక గంట వ్యాయామం చేయడం,మొదలగు విషయాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించబడినదని డాక్టర్ కేశవులు తెలిపారు.

# కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా పనులు ఎలా ప్రారంభిస్తారు..

## – కౌన్సిలర్ సూర్య గౌడ్.. – పుట్టపర్తి అభివృద్ధికి అందరి సహకారం తీసుకోవాలి : ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులలో సంబంధిత కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా పనులు ఎలా ప్రారంభిస్తారు అని కౌన్సిలర్ సూర్య గౌడ్ అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులవతి అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సూర్య గౌడ్ మాట్లాడుతూ వారం రోజులు క్రితం తన వార్డులో సిమెంటు రహదారి నిర్మాణానికి, నూతన బోరు ఏర్పాటుకు భూమి పూజ చేశారని, నా వార్డులో చేస్తున్న పనులకు కనీస సమాచారం ఎందుకు ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పందుల సంచారం అధికంగా ఉందని, వాటిని నిర్మూలించి పుట్టపర్తిని సుందరంగా ఉంచడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో ప్రధాన రహదారి తో పాటు వీధులలో తెల్లవారుకు మునుపే రహదారులను శుభ్రం చేస్తే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సరఫరా లో పనిచేసే కార్మికులు సమ్మెలోకి వెళ్లిన సందర్భంలో ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు






తీసుకోలేదని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణంలోని వ్యాపారస్తులతో పాటు బిల్డర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రముఖుల సహకారం తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పేరుకు పోయిన పన్నుల వసూలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. బుక్కపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి మున్సిపాలిటీకి రావాల్సిన సెస్ నిధులను వెంటనే తెప్పించాలన్నారు. పడమర గేటు రహదారి అభివృద్ధి పనులు త్వరగా చేపట్టడం జరుగుతుందని, ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు అయ్యాయన్నారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల కోసం 105 కోట్లతో డిపిఆర్ తయారుచేసి ఇచ్చామని, త్వరలో నిధులు వస్తాయన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఈ నిధులతో పుట్టపర్తి రూపురేఖలు మార్చవచ్చునన్నారు. జాయి లుక్కాస్ అనే కంపెనీ నుంచి పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి 1.20 కోట్ల నిధులు వస్తున్నాయని, రెండు వారాలలో పనులు ప్రారంభిం చడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలో నిర్మితమైన మరుగు దొడ్లను వినియోగం లోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారి స్వాతికి ఎమ్మెల్యే సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పన్నుల బకాయిల చెల్లింపులో కౌన్సిలర్లు అధికారులకు సహకరించాలని కమిషనర్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు.

# నాణ్యతలో రాజీ పడవద్దు:ఎమ్మెల్యే

## – రామగిరి కేజీబీవీలో 1.60 కోట్లతో అదనపు భవనాల నిర్మాణానికి భూమిపూజ..

**రామగిరి మేజర్ న్యూస్:** ఐదేళ్ల వైసిపి పాలనలో చేయలేని పనులను. ఒక ఏడాదిలోనే చేసి చూపిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అంతకుముందు రామగిరి కస్తూరిబా పాఠశాలలో 1కోటి 60 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అదనపు భవనాలకు అధికారులు, టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం పాఠశాలల్లో ఉన్న అన్ని గదులను పరిశీలించారు. అక్కడున్న ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాట్లాడుతూ భవన నిర్మాణంలోని నాణ్యతలో రాజీ పడవద్దు అని ఆమె సూచించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాసులు ,పాఠశాల ఎస్ఓ సౌమ్యలత, టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, కన్వీనర్ సుధాకర్, విద్యా కమిటీ చైర్మన్ జై సింహా, గుర్రం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, విశ్వనాథ్,నాగేష్ నాయుడు, పూజారి అక్కులప్ప, నరసయ్య, పేపర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### సుద్ధకుంటపల్లిలో డోర్ టు డోర్ కార్యక్రమం

అనంతరం సుద్ధకుంటపల్లి గ్రామానికి వెళ్ళగా అక్కడ గ్రామస్తులు, టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే సునీత ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.



అలాగే రామగిరి మండలంలో ఎంత అభివృద్ధి చేశామన్నది ప్రజలకు తెలియజేశారు. పథకాల గురించి కూడా ఆరా తీశారు. తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల విషయంలో దాదాపుగా అన్నిచోట్ల సంతృప్తి కనిపించింది. ఎమ్మెల్యే సునీత దృష్టికి కొన్ని సమస్యలు తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న నాలుగేళ్లలో అన్ని చెరువులకు నీరు అందించడంతోపాటు... ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

### మంత్రి నారాయణను కలిసిన

# రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు..

## – పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన జిల్లా అధ్యక్షులు తొండపునాటి శంకరయ్య

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు శంకరయ్య ఆధ్వర్యం లో పలువురు బలిజ సంఘం సభ్యులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి నారాయణను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు శంకరయ్య పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందులో భాగంగా శ్రీకృష్ణదేవరాయ జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలని, బలిజలకు బలిజ కార్పొరేషన్ ద్వారా బలిజ కళ్యాణ మండపం నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు రమేష్, నాయకులు విజయభాస్కర్, పాముారాయి వెంకటేశ్వర్లు, బళ్లారి వెంకటరాముడు, పాండు రంగా స్వామి, రంగనాయకులు, లింగమయ్య, గురుమూర్తి, పావురాల శేఖర్, గుర్రం నాగభూష్ణం, రామకృష్ణ, అక్షిత రవి, ప్రభాకర్, నాగరాజు, వీరన్న, చలపతి, ముత్యాలు, రామాంజనేయులు, మధుసూదన్, సురేష్, రేవంత్ పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# ఉమ్మడి జిల్లాలో మృతి చెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత నెలలో వేర్వేరుగా అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు హోంగార్డులకు జిల్లా ఎస్పీ జగదీష్ , ఆర్థిక సాయం అందించారు. సత్యసాయి జిల్లాకు చెందిన హోంగార్డు బి తిరుపాల్ నాయక్ కుటుంబానికి జిల్లా హోంగార్డుల ఒక్కరోజు వేతనం నుండీ రూ. 4,33,200/- ఫ్లాగ్ ఫండ్ కింద రూ. 10 వేలు... అనంతపురం జిల్లాలో పని చేస్తూ మరణించిన లక్ష్మిరెడ్డి కుటుంబానికి ఫ్లాగ్ ఫండ్ కింద రూ 10 వేలు ... శ్రీసత్యసాయి జిల్లా హోంగార్డుగా పని చేస్తూ చనిపోయిన నరసింహులు కుటుం బానికి రూ. 10 ఫ్లాగ్ ఫండ్ కింద ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో శుక్రవారం అందజేశారు. ఉమ్మడి జిల్లా హోంగార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా మృతి చెందిన సహచర హోంగార్డు కుటుంబాలకు అందజే యడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు పవన్ కుమార్, రాముడు, ఆర్ ఎస్ ఐ జాఫర్ పాల్గొన్నారు.



# 31న జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఐ నాయకులు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోని ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఈనెల 31న ఏర్పాటుచేసిన సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ధర్మవరంలోని ఎన్జీవోమునదు జరిగిన కార్యక్రమంలో సిపిఐ మహాసభ పోస్టర్లను సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ఏపీ చేతి వృత్తుదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్సన్ బాబు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగ మధు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ , సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టి రమణ, శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి,చెన్నంపల్లి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, బత్తలపల్లి మండల కార్యదర్శి వెంకటేష్,సన్న పెద్దన్న, ఓబులేష్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, మహేంద్ర ప్లంబర్స్ కార్మిక సంఘం నాయకులు గోవిందరాజులు,లక్ష్మీనారాయణ,తాజ్,ఆంజనేయులు, సుబ్బు, మహిళా సమైక్య లలితమ్మ లింగమ్మ,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి




జిల్లాలో చాలా వెనుకబడిన జిల్లా కరువు కోరల్లో నిత్యం నలిగిపోతున్న జిల్లా నిత్యం వలసలు రైతాంగ ఆత్మహత్యలు జరుగుతున్నటు వంటి జిల్లా ఈ జిల్లాలో అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు . ఈ సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . కావున ఈ మహాసభలకు జయప్రద మీ వంతు ఆర్థిక సాయం అందించి జయప్రదం చేయాలని తెలియజేశారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టవలసిన బాధ్యత అందరిమీద ఉంది

**- ధర్మవరం రైల్వే స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవ అక్రమ రవాణా ఏ రూపంలో జరిగిన దానిని అరికట్టవలసిన బాధ్యత అందరిమీద ఉందని రైల్వే స్టేషన్ మేనేజర్ చర్ల నరసింహనాయుడు తెలిపారు. జూలై 30వ తేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జరుగుతున్న మాసోత్సవాలలో భాగంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది అని తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం సత్యసాయి జిల్లాలోని ధర్మవరం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో జస్ట్ రైట్స్ సంస్థ సహకారంతో సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు అధ్యక్షతన ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జి ఆర్ పి రైల్వే పోలీసులు సహకారంతో మహిళలు బాలికల అక్రమ రవాణా పై రైల్వే ప్రాంగణంలోని ప్రయాణికులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ జిల్లా చల్లా నరసింహనాయుడు, ఆర్ పి ఎఫ్, ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎస్. ఐ కోటేశ్వరరావు, జీఆర్పి ఎస్సై వెంకటేశ్వర రెడ్డి, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య గారీ సమత




స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు, వెంకటేశ్వర్లు మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి మురళీధర్ మాట్లాడుతూ మహిళలు బాలల అక్రమ రవాణా లేని సత్యసాయి జిల్లాగా మనం చూడాలంటే అక్రమ రవాణా నివారణలో అందరూ సమిష్టిగా బాధ్యత తీసుకోవాలని అన్నారు. మానవ అక్రమ రవాణా అనేక రూపాలలో జరగవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ ఎస్ఐ కోటేశ్వరరావు, జి ఆర్ పి ఎస్సై వెంకటేశ్వర్ రెడ్డి, సమత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మనోహర్ నాయుడు ఉమా శంకర్ రెడ్డి, బాబ్జాన్ పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీని ప్రజల్లోకి తీసుకెళ్లండి



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనిస్థానిక వీరశైవ కళ్యాణ మండపం నందు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సర్పంచ్ వాగేష్, మరియు మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు మరియు ఎంపీపీ ఈరన్న ఆధ్వర్యంలో బాబు సూర్యుడి మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ మంత్రి హెచ్ బి నర్సిగౌడ, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆర్గనైజేషన్ యాక్టివిటీ వజ్ర భాస్కర్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం మధులత హాజరయ్యారు. వారుమాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాలతో పేదలు, రైతుల సంక్షేమానికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు అనంతరాజు, భూతరాజు, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు గొల్ల మారనపల్లి చిత్తన్న, బీడీ నర్సింహమూర్తి, మాజీ టెంపుల్ చైర్మన్ మంజునాథ్, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 9వ వార్డ్ లింగిశెట్టిపాలెం వీధిలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు, వార్డు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం అందరూ కలిసి మాసపల్లి సాయి కుమార్ కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి గారి ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ సాధారణమైన వ్యక్తిగా మాసపల్లి సాయికుమార్ జీవనం గడుపుతూ, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి అడుగు పెట్టారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి గారి ప్రభాకర్ రెడ్డి, గజ్జల శివ, చింతా ఎల్లయ్య, కే. శ్రీనివాసులు, జెన్నే సూరి, గోవర్ధన్ నాయుడు, భార్గవ, బాలకృష్ణ, ఆకుల రామలింగ, బి.రవి, అశోక్, లక్ష్మీపతి, శ్రీహరి, కేశవరెడ్డి, శివ, ఓం, కుమార్, రామాంజి, భాస్కర, దాము, వెంకటేశు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు నేడు క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్

**-ఎవరికి మినహాయింపు ఇవ్వద్దు... ఎంఈఓ శ్రీనివాసులు**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుపై విద్యావ్యవస్థలో నూతన మార్పులను తీసుకొస్తుంది అని రామగిరి మండలం విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నేడు రామగిరి మండలం లో నాలుగు క్లస్టర్ పరిధిలో ఉపాధ్యాయులందరికీ క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ ను నిర్వహిస్తున్నామని విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అలాగే ఈ క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ కు అన్ని పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడు హాజరవ్వాలని, ఉపాధ్యాయులకు ఎటువంటి సెలవును మంజూరు చేయరాదని, ఎవరికి కూడా మినహాయింపు ఇవ్వరాదని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ కు మండల విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. రామగిరి మండల పరిధిలో పేరూరు నసనకోట కుంటిమద్ది రామగిరి కేంద్రంలో క్లస్టర్ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఐదు గంటల వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# వడ్డెర్ల సమస్యలపై మంత్రి నారాయణకు వినతి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** వడ్డెర్ల సామాజిక వర్గానికి సంబంధించి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ.. వడ్డెర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు శుక్రవారం నగరానికి విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వడ్డెరలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, కార్పొరేషన్‌కు ప్రత్యేక నిధులు, సిబ్బంది నియామకం, కొండ క్వారీలలో రాయితీ, ప్రమాదవశాత్తు మరణించిన వడ్డెర కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వృత్తి ఆధారిత అభివృద్ధికి సాంకేతిక పరికరాలలో రాయితీ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దలవాయి వెంకటనారాయణ, కుంచపు సుధాకర్, టీచర్ రామ్మోహన్, లక్ష్మన్న, దుర్గేష్, సుంకన్న, వెంకీ, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కొత్త నోటిఫికేషన్ ప్రకటించాలి

**-ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్**

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా లోని సమగ్ర శిక్ష కార్యాలయంలో గత సంవత్సరం క్రితం సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిం దని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అందుకు సంబంధించిన నియామకాలు జరగలేదని సత్య సాయి జిల్లా ఏపీ టీ ఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బడా. హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సెక్టోరియల్ , అసిస్టెంట్ సెక్టోరియల్ నియామకానికి సంబంధించి చాలా మార్పులు చోటు చేసుకోవడం జరిగింది. ప్రస్తుతం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నటువంటి వారికి కూడా సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ లో నియామకానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగింది.కావున పాత నోటిఫికేషన్ రద్దు చేసి కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి అందరికీ అవకాశాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు దీనిపై పునః పరిశీలించి అందరికీ అవకాశం కల్పించే విధంగా చూడాలని నాయకులు కోరారు.

## సాంఘీక సంక్షేమ

# వసతి గృహాలలోని సమస్యలు పరిష్కరించాలి

**- ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్**



**హిందూపురం మేజర్ న్యూస్ :-** నియోజకవర్గం లోని ఎస్సీ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్ కోరుతూ శుక్రవారం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ వసతి గృహాలు అనేక సమస్యల కు నిలయాలుగా మారాయి. ప్రధానంగా సరైన భవనాలు లేకపోవడం, ఉన్న భవనాలు కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థుల భయాందోళన గురవుతున్నారు .అదేవిదంగా సరైన వసతి గృహం తో పాటు నాణ్యమైన భోజన సదుపాయం కల్పించాలి ,విద్యార్థులకు త్రాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రతి హాస్టల్ లో నియమించాలని,విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొట్నూరు అంజి,మంజు,సురేష్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పెత్తనం చేజార్చుకోకూడదని శతవిధాలయత్నంలో ఒకరు..

## వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆరాటంలో మరొకరు






- తాడిపత్రిలో సంకట స్థితిలో వైఎస్ఆర్సిపి
- ఆంక్షల పేరుతో ఉనికి కోల్పోతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి
- ఇదే మంచి తరుణం అంటూ ముందుకు వస్తున్న ద్వితీయ శ్రేణి నేతలు
- ఎట్టకేలకు తాడిపత్రిలో వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో 'బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహణ

**అనంతపురం, మేజర్ న్యూస్:** 'ఇల్లు కాలి ఒకరేడుస్తుంటే.. చుట్ట కాల్చుకునేందుకు నిప్పడిగారంట' అన్నట్లుంది తాడిపత్రిలో వైసిపి పరిస్థితి..!శాంతి భద్రతలకు భంగం కలుగుతుందన్న కారణం చూపుతూ అటు టిడిపి నేతలు, ఇటు పోలీసుల ఆంక్షలతో ఏడాదిగా తాడిపత్రి పట్టణంలోకి అడుగుపెట్టలేక పోతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఉనికి కోల్పోతున్నారేమో అనిపిస్తోంది. తాడిపత్రిలోకి అడుగుపెట్టేందుకు తనకు కోర్టు అనుమతి ఉందని తరచూ ఆయన పట్టణంలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నించడం.. దీంతో ఒకవైపు టిడిపి శ్రేణులు అప్రమత్తం కావడం.. మరోవైపు పోలీసుల అడ్డగింతతో ఆయన ప్రయత్నం ఫలించడం లేదు. తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతుండడంతో తాడిపత్రి నియోజకవర్గంలో వైసీపీ శ్రేణుల్లో నిరాశ, నైరాస్యం నిండుకుంటోంది. తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి పరిస్థితిని చూసి ఆయనకు మద్దతుగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డితో సహా మిగిలిన నేతలు ఆయనను ఎలాగైనా తాడిపత్రిలోకి వెళ్ళనిచ్చేలా జిల్లా ఎస్పీ వద్ద శతవిధాల ప్రయత్నం చేసి విఫలమయ్యారు. టిడిపి నేతల సవాళ్లు, పోలీసుల ఆంక్షల నడుమ ఇక పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి తీసుకెళ్లలేమో అనుకున్నారో ఏమో..! కనీసం తాడిపత్రిలో కార్యకర్తలకు కాసింత మనోధైర్యం ఇవ్వాలనుకున్నారో ఏమో.. పెద్దారెడ్డి లేకుండానే తాడిపత్రిలో శుక్రవారం 'బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ' పేరుతో ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో కార్యక్రమం మమ అనిపించారు. వాస్తవంగా ఈ కార్యక్రమం కేతిరెడ్డి పెద్దారెడ్డి నేతృత్వంలో గత రెండు రోజుల కిందటే తాడిపత్రిలో నిర్వహించాలని వైసిపి జిల్లా పెద్దలు నిర్ణయించారు. అయితే విపక్ష పార్టీలకు తాడిపత్రిలో ప్రజాస్వామ్య పద్ధతిలో కార్యక్రమం చేసుకునే వీలుంది. అయితే ఎన్నికల ముందు ఫ్యాక్షన్ మొదలెడతానని వ్యాఖ్యానించిన పెద్ద రెడ్డిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో తాడిపత్రిలో అడుగుపెట్టనిచ్చేది లేదని.. అవసరమైతే స్థానికంగా ఉన్న వైసిపి శ్రేణులతో కలిసి వైసిపి జిల్లా నాయకత్వం ఎలాంటి కార్యక్రమాలనైనా చేసుకోవచ్చునని టిడిపి నేతలు, మహిళా కౌన్సిలర్లు స్పష్టం చేశారు. దీంతో పెద్దారెడ్డి లేకపోతేనేం.. తాడిపత్రిలో వైసిపి పార్టీనైనా బతికించుకుందాం అనే నిర్ణయానికి వచ్చిన వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఎట్టకేలకు శుక్రవారం బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించి ఏదో రకంగా మమ అనిపించారు.

**ద్వితీయ శ్రేణి నేతల సారధ్యంలో..'బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహణ దేనికి సంకేతమో..?**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో..వైసిపి పార్టీ అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా ఇదివరకే పలుమార్లు కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఈ ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, అన్ని నియోజకవర్గాల్లో జరుగుతున్నాయి గాని ఒక తాడిపత్రి నియోజకవర్గంలో మాత్రం జరగడం లేదు. కారణం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి అడుగుపెట్టనివ్వకపోవడమేనని అర్థమవుతుంది. అలా అనడం కంటే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి అడుగుపెట్టేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులను సమన్వయంతో తనకు మద్దతుగా కూడగట్టుకోకపోవడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒంటరిగా పోరాడుతున్నారే తప్ప ప్రధానంగా తాడిపత్రి పట్టణంలోని ద్వితీయ శ్రేణి నాయకులు, పార్టీ శ్రేణుల మద్దతు కూడగట్టుకోవడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా తమ నాయకుడు ఇదిగో వస్తాడు.. అదిగో వస్తాడంటూ వేచి చూసిన ద్వితీయ శ్రేణి నాయకులకు నిరాశ, నిస్పృహలే మిగిలాయి. ఇదే అవకాశంగా కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు ఒక జట్టుగా ఏర్పడి పార్టీ కార్యక్రమాలను నిర్వహించేందుకు సాహసించి ముందుకు వచ్చారు. ఇందులో భాగంగానే ఇటీవల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్ రెడ్డి, ఫయాజ్ భాషాలు ముందుండి నిర్వహించారు. కార్యక్రమం ఎవరు నిర్వహిస్తేనేం.. చాలా కాలానికి పార్టీ కార్యక్రమం జరుగుతోందని సంతోషించి పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇదే క్రమంలో తాడిపత్రిలో వైసీపీ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆ పార్టీ అధినేత, వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదికాలంగా తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వడం లేదని చేసిన వ్యాఖ్యానం సానుభూతితో అన్నదో.. లేక ప్రత్యామ్నాయంగా స్థానికంగా ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహించినట్లు సంకేతమో? అన్న విషయం అర్థం కావడం లేదు.అయితే సందట్లో సడే మియా అన్న చందంగా తాడిపత్రి పట్టణంలో తమ పట్టు సాధించేందుకు వైసీపీలోనే ఒకరిద్దరు నాయకులు తెరపైకి వస్తున్నారు. అధికార కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ధీటుగా వైసిపి అధిష్టానం చేపట్టిన బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని కూడా తాడిపత్రిలో నిర్వహించాలని జిల్లా పెద్దలు నిర్ణయించారు. ఈ నిర్ణయం స్థానికంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వానికి కలిసి వచ్చింది. ఎట్టకేలకు శుక్రవారం తాడిపత్రిలో ఈ కార్యక్రమం జరగడంతో వైసిపి ద్వితీయ శ్రేణి నాయకుల్లోనూ, పార్టీ శ్రేణులను ఒక విధమైన ధీమానిచ్చింది. అయితే స్థానికంగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకుడు ఇటీవల తరచుగా ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసినప్పుడల్లా తాడిపత్రిలో కార్యకర్తలకు అండగా నిలవాల్సిందిగా పదేపదే తనకు హితబోధ చేసేవారని శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తన ప్రసంగంలో పేర్కొనడం కొసమెరుపు.

# అల్లర్లు సృష్టించి గొడవలకు దిగితే కఠిన చర్యలు

## ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యువత గంజాయి, గుట్కా లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలా కాకుండా వాటికి బానిసలై కాలనీల్లో అనవసరంగా అల్లర్లు సృష్టించి, గొడవలకు దిగితే పోలీసు చర్యలు కఠినంగా ఉంటాయని ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పాత బజార్ గాంధీ చౌక్ వద్ద ఎస్సై జనార్ధన్ నాయుడు కాలనీ వాసులు, యువతకు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను వినియోగించినా, వాటి విక్రయాలను ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు జరపరాదని, సమాజంలో ప్రతి ఒక్కరు



సత్ప్రవర్తన తో మెలగాలని గుర్తు చేశారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, శిరస్థానం లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే చట్టరీత్యా నేరమని చెప్పారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జనసేన 1వ డివిజన్ ఇంచార్జ్ ప్రసాద్ ఇంటికి విచ్చేసిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం ఒకటవ డివిజన్ లో శుక్రవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన ఒకటవ డివిజన్ ఇంచార్జ్ ప్రసాద్ స్వగృహానికి వారు విచ్చేశారు. ఈ సందర్భంగా నాయకులు ప్రసాద్ కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం జనసేన ప్రసాద్ తేనేటి విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను కలిసిన ప్రెస్‌క్లబ్ కమిటీ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణను ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆజాద్, కార్యదర్శి భాస్కర్‌రెడ్డిలు ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సహకరించాలని ఎంపీని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీనిచ్చారు. ఎంపీని కలిసిన వారిలో ప్రెస్‌క్లబ్ కోశాధికారి రవి, సీనియర్ జర్నలిస్టులు బెంజ్‌మెన్, నాగరాజు, కుంచపు భాస్కర్, హరికృష్ణ, కుళ్లాయప్ప తదితరులు ఉన్నారు.

## వీకే ఆదినారాయణ రెడ్డికి ఘన నివాళులు



**యాడికి, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు అనంతపురం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో మూల స్తంభం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం పేదల పక్షాన పోరాడిన పోరాటయోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు వికే ప్రదీప్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, జూటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మించిన వి.కే ఆదినారాయణ రెడ్డి నిత్యం నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల కూలి డబ్బులు కోసం పోరాటాలు చేస్తూ భూస్వాములకు ఎదురు తిరిగి అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి సిపిఐ సీనియర్ నాయకులు శ్రీరాములు, నీలూరు లక్ష్మయ్య సంజీవరెడ్డి నారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి పాపిరెడ్డి, జూటూరు బషీర్, గరిడి శివన్న రామయ్య వెంకటయ్య చౌడప్ప, ఎల్ అండ్ టి రసూల్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుళాయి రెడ్డి, సిపిఐ యూత్ నాయకులు జూటూరు మహబూబ్ రబ్బాని, నాయకులు వెంకటస్వామి, నారాయణస్వామి, వెంగమ నాయుడు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 20న దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక సమావేశం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా దూదేకుల ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎంపిక సమావేశం ఈనెల 20న ఉదయం 10 గంటలకు దూదేకుల ఫంక్షన్ హాలు( చమన్ ఫంక్షన్ హాల్) నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సి. మస్తాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్షావలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశమునకు అనంతపురం జిల్లాలో గల దూదేకుల ఉద్యోగులు అందరూ తప్పకుండా హాజరై నూతన కమిటీ ఎంపికలో పాలుపంచుకోవాలని, సంఘ శ్రేయస్సుకు విద్యార్థుల శ్రేయస్సుకు , ఉద్యోగుల శ్రేయస్సుకు కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ సమావేశమునకు జిల్లాలో దూదేకుల ఉద్యోగ సంఘ సభ్యులు, అధికారులు, సంఘ సభ్యులు అందరూ పాల్గొనాలని కోరారు.

## ఉద్యమాల నిర్మాణంలో వీకే ఆదినారాయణ రెడ్డి కీలక పాత్ర

### - సిపిఐ జిల్లా కార్యదర్శి సి .జాఫర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత, ప్రజా ఉద్యమ నాయకుడు కామ్రేడ్ వి.కె. ఆదినారాయణరెడ్డి 28వ వర్ధంతిని పురస్కరించుకుని, సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం నగరంలోని నేషనల్ పార్క్ వద్ద ఉన్న వికె స్మారక స్థూపం వద్ద ఘన నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్, సహాయ కార్యదర్శులు పాల్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జునలు హాజరై వీకే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ... విద్యార్థిదశ నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో భాగమై, 1943లో కమ్యూనిస్టు పార్టీలో చేరిన వికెగారు, 54 ఏళ్లపాటు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. అనంతపురం జిల్లాలో సాగునీటి కోసం సాగించిన ఉద్యమాలు, రాయలసీమలో మానవ హక్కుల కోసం చేసిన పోరాటాలు ఆయన జీవితంలో కీలక ఘట్టాలుగా నిలిచాయన్నారు. వ్యవసాయ కార్మిక ఉద్యమాలకు వికె శిల్పిగా నిలిచారని, చీమలవాగుపల్లె, తరిమెల వంటి గ్రామాల్లో జరిగిన పోరాటాలకు ఆయనే వ్యూహకర్త అని గుర్తు చేశారు. “కూలీ పెంచమంటే” భూస్వామ్య శక్తులు పోలీసులతో దాడులు చేయించిన దుస్థితుల్లో ధర్మవరం, తాడిపత్రి ప్రాంతాల్లో ఫ్యాక్షన్ శక్తులకు అడ్డుగోడగా నిలిచిన ధైర్యవంతుడని కొనియాడారు. పోలీసుల అణచివేతల నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సంఘాన్ని ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజాస్వామిక శక్తులను ఐక్యపరచిన నాయకుడిగా వికె పాత్రను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి ,వీకే ఆదినారాయణ రెడ్డి బంధువులు రఘునాథ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, పద్మావతి,రమణ, చిరంజీవి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధుడితో నా ప్రయాణం నాటిక ప్రదర్శన

### - హాజరైన కెవిపిఎస్, డిహెచ్‌పిఎస్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, డిహెచ్పిఎస్, ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల నాయకులు కలిసి అనంతపురం జిల్లా లోని కృష్ణ కళామందిరం వద్ద శుక్రవారం రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన బుద్ధుడితో నా ప్రయాణం అనే గొప్ప నాటిక ప్రదర్శన కార్యక్రమానికి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కమిటీ నాయకులు, బి యోగానంద, జిల్లా కమిటీ నాయకుడు రామాంజనేయులు, మండల నాయకుడు మనూరు గోవిందప్ప, మండల కమిటీ సభ్యుడు మెలవాయి రవి, డి హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు హనుమంతు, ఏపీ ఎమ్మార్పీఎస్ మడకశిర ఇన్చార్జ్ గొరివిపురం అంజి, రాయలసీమ ప్రచార కార్యదర్శి రఘు., బుల్లసముద్రం నాగేంద్ర, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు ఎల్లవేళలా వైద్య సేవలు

### అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం

### డబ్బులు అడిగినా, మోసానికి పాల్పడిన ఫిర్యాదు చేయండి - పోస్టర్ల విడుదల

అనంతపురం, మేజర్ న్యూస్ : రోగులకు అందించే సేవలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా నిత్యం అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా నంబరును ఏర్పాటు చేసి రోగులకు వైద్యాన్ని చేరువ చేస్తున్నామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తెలిపారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ కార్యాలయంలో ఆసుపత్రి వైద్య సేవలకు సంబంధించిన రోగులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన నంబర్ పోస్టర్లను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్య సేవలకు అందించే క్రమంలో భాగంగా వారికి ఎదురు ఎలాంటి సమస్యనైనా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో నా ప్రత్యేకంగా వారి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలను అందించే క్రమంలో వారికి ఎదురయ్యే ఎలాంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకువస్తే దానిని పరిష్కరించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని తెలిపారు. వైద్య సేవలకు సంబంధించి 24 గంటల పాటు ఇది అందుబాటులో ఉంటుందన్నారు. అదేవిధంగా వైద్య సేవలకు సంబంధించి ఎవరైనా డబ్బులు అడిగితే, మోసానికి పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని దానిని పూర్తిగా నివారించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ శివకుమార్, డాక్టర్ శౌరి, డాక్టర్ సౌజన్య కుమార్, డాక్టర్ సుచిత్ర, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## నిర్లక్ష్యం వహించిన అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవు...

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..

పుట్టపర్తి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు అందేలా చూడాలని, నిర్లక్ష్యంగా - బాధ్యతారహితంగా ప్రవర్తించిన అధికారులకు, సిబ్బందికి కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పి4, పిజిఆర్ఎస్, వసతి గృహాల తనిఖీ తదితర అంశాలపై ఆర్డీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, ఎంపీడీవో లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారులు- సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించే ముందు విస్తృత ప్రచారం గావించాలని, గ్రామంలోని ప్రజలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సదరు గ్రామ సభలలో బంగారు కుటుంబాలను, ఆదర్శులను గుర్తించాలన్నారు. ప్రస్తుతం ఆయా మండలాలు, గ్రామాల వారిగా ఎన్ని బంగారు కుటుంబాలను, ఆదర్శులను గుర్తించారని ప్రశ్నించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ లో భాగంగా అధికారులు తప్పక ఆయా మండల పరిధిలోని వసతి గృహాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాలలో నీటి వసతి, భోజన వసతి సక్రమంగా జరుగుతున్నది లేనిది తనిఖీ చేసి నివేదిక పంపాలన్నారు. త్రాగునీటి ట్యాంకులను సకాలంలో శుభ్రపరచే విధంగా ఆయా మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని అలాగే సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షించాలన్నారు. ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, సేవలపై ఫీడ్ బ్యాక్ లను సేకరించాలన్నారు. వసతిగృహాల్లో ఉన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సంక్షేమ అధికారులు తరచూ వసతి గృహాలను విజిట్ చేయాలన్నారు. ఈ విషయంపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని, కాచిన నీటిని చల్లార్చి త్రాగాలన్నారు. అధికారులందరూ వారి ప్రధాన స్థానంలో ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. వసతి గృహాలలో కచ్చితంగా మెను ప్రకారం భోజనం అందించాలన్నారు. వసతి గృహాలలో వందకు వందశాతం అడ్మిషన్లు అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వసతి గృహాలలో రూఫ్ లెవెల్ లో నీరు నిలవకుండా చూడాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలన్నారు.



# మోతాదు మించిన ఫ్లోరైడ్‌తో దుష్పరిణామాలు

### - ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :నిత్యం సేవించే తాగునీటిలో ప్రమాణాలకు మించి ఫ్లోరైడ్ ఉన్న అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, చికిత్స లేని ఫ్లోరోసిస్ వ్యాధికి గురి కావాల్సి ఉంటుందని జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఫ్లోరోసిస్ వ్యాధి నివారణ, అవగాహ నపై సిబ్బందికి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రకృతి పరంగా లభించే నీటిలో తగు స్థాయిలో ఫ్లోరైడ్ ఉన్న మనకు రక్షణ కల్పిస్తుందని, మోతాదు మించి అధికంగా ఫ్లోరైడ్ ఉన్న నీరు సేవించిన ఫ్లోరోసిస్ వ్యాధికి గురికావాల్సి వస్తుంది అన్నారు. ఈ వ్యాధి భారీన పడిన చిన్న వయసులోనే వృద్ధాప్య అగచాట్లు పడాల్సి వస్తుందన్నారు. ఫ్లోరైడ్ వల్ల కాళ్లు చేతులు నడుము వంకర పోవడం జరుగుతుందని, తద్వారా యువకుల సైతం ఇతరులపై ఆధార పడాల్సి వస్తుందన్నారు. ఫ్లోరోసిస్ ప్రమాద స్థాయికి చేరిన మంచాల కి పరిమితం కావాల్సి ఉంటుందని తెలిపారు. నీటిలో ఫ్లోరైడ్ శాతాన్ని గుర్తించడానికి నీటి పరీక్షలు చేపట్టాలని, ఫిల్టర్ల ద్వారా ఫ్లోరైడ్ తొలగించి నీటిని సారించాలన్నారు. అవసరమైన చోట ప్రభుత్వాలు వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫ్లోరోసిస్ బాధితులను గుర్తించి వైద్య సాయం అందించాలన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాధితులకు మల్టీ విటమిన్ మాత్రలు పాటు ఆహారపు అలవాట్లు తెలియజేయాలన్నారు. బాధితులకు చేతి కర్రలు,వాకర్లు, నడుము, మెడ. బెల్టులు అందించడం జరుగుతుంది అన్నారు, నీటి పరిశీలన చేసి అవ సరం ఉన్నవారికి పునరావాస పరికరాలు అందించాలన్నారు. అనంతరం పలువురు చిన్నారులకు ఫ్లోరోసిస్ డెంటల్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ సిబ్బంది కిషోర్, స్థానిక వైద్యాధికారిని శ్వేత, డాక్టర్ రాజేంద్ర, సిహెచ్ఓ సరస్వతి, సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.





## అసాంఘిక కార్యకలాపాలకు యువత దూరంగా ఉండాలి

### – సామాజిక సేవా కార్యకర్త బీఎం నాదల్

రాయదుర్గం, మేజర్ న్యూస్: గంజాయి, మద్యంసేవనం, డ్రగ్స్ ఇతరత్ర మత్తు పదార్థాల వాడకంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు నేటి యువత దూరంగా ఉండాలని సామాజిక సేవా కార్యకర్త బీఎం నాదల్ అన్నారు. పట్టణంలోని తన స్వగృహంలో అసాంఘిక కార్యకలాపాలు, ఆత్మహత్యలపై ఆయన శుక్రవారం యువకులకు అవగాహన కల్పించారు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువకులు కొంతమంది ప్రేరేపించడం వల్ల పెడదారులు పట్టి, జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నత చదువులు చదివించాలని . వారు జీవితంలో ఉన్నత స్థితిలో ఉండాలని భావించిన తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయడం తగదన్నారు. నేటి యువత సమాజ శ్రేయస్సులో భాగస్వామ్యం వహించడానికి యూనియన్లు ఏర్పాటు చేసుకుని, ప్రజలకు చేతనైన సహాయం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, స్టోర్ డీలర్ల మోసాలు,, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ఆయన యువకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శ్రీనివాసులు, రాజు, మారెన్న తో పాటు యువకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వికే.ఆదినారాయణ రెడ్డికి ఘననివాళులు..



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని విఙ్ఞేశ్వరకాలనీలోశనివారం స్వర్గీయ కామ్రేడ్, వికె ఆదినారాయణరెడ్డి .28వ వర్ధంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐమండల కార్యదర్శినాగేంద్ర అద్వర్యం లోజరిగిన,ఈసమావేశంనకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేశవరెడ్డిపాల్గొని.వికె.ఆదినారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాకేశవరెడ్డి మాట్లాడుతూ,పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఇంటిస్థలాలు, సాగుభూములుతదితరు వాటిపై నిరంతరము పేదల పక్షాన నిలబడి ఎన్నో పోరాట ఉద్యమాలు చేపట్టారన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి.జె మల్లికార్జున,సీనియర్ నాయకులురమణ,ముట్టాల శ్రీరాములు,రమణప్ప, మండల సహాయ కార్యదర్శి మలరాయుడు,తాలూకా సహాయ కార్యదర్శి మంచినీళ్ళ వరప్రసాద్. మండల సీనియర్ నాయకులు వెంకటేష్. నారాయణమ్మ. అస్వత్తమ్మ తదితరులు పాల్గొన్నారు...

## గంజాయి విక్రేత అరెస్టు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్, అనంతపురం, ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, ఎన్ఫోర్స్మెంట్ వింగ్, అనంతపురము మరియు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, అనంతపురము వారు వారి వారి సిబ్బందితో రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు సంయుక్త దాడులు చేయగా అనంతపురం రూరల్ మండలం ఎన్టీఆర్ కాలనీ కి చెందిన షికారి శీన అనే వ్యక్తి గంజాయి అమ్ముతుండగా పట్టుకొనుటకు ప్రయత్నించే క్రమంలో తన ద్విచక్ర వాహనాన్ని వదిలేసి పారిపోయాడు. అతను వదిలి వెళ్ళిన ద్విచక్ర వాహనం నందు 418 గ్రాములు ఎండు గంజాయి ఉండడంతో అతని పై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని మరియు గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. కేసు విచారణలో భాగంగా పరారీలో ఉన్న ముద్దాయిని అరెస్టు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ లక్ష్మి సుహాసిని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అనంతపురం ఎం సత్యనారాయణ, ఎస్సైలు నరేష్, జయనరసింహ సిబ్బంది రమేష్ బాబు, నాగ ముని, మారుతి మరియు రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అనంతపురం ఎం సత్యనారాయణ అనంతపురం పట్టణం మరియు చుట్టుపక్కల గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని సమాచారం పై దాడులు చేశామని ఎవరైనా గంజాయి రవాణా చేసిన అమ్మిన మరియు సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# బాలికల హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ



అగలి మేజర్ న్యూస్: స్థానిక మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను శుక్రవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని విద్యార్థినిలతో ఎంఈఓ మాట్లాడి విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సార్ హాస్టల్లో కరెంట్ పోతే చార్జింగ్ బల్బులు లేవని, వాష్ రూమ్, బాత్రూం లో టాయిలెట్లు పగిలిపోయాయని, నీళ్ల ట్యాంక్ కూడా పగిలిపోయిందని,వంట వండి వడ్డించడం లేదని,బాల్కనీ రూమ్ లో కసువు ఊడ్చడం లేదని,వంటను మెనూ ప్రకారం వడ్డించడం లేదని, వంటను రుచికరంగా వండటం లేదని, 21వ గదిలో బల్బులు లేవని కొంతమందికి మంచాలు లేవని విద్యార్థినిలు ఎంఈఓ తో మొరపెట్టుకున్నారు. కరెంటు పోతే భయం వేస్తుందని వనజాక్షి అనే విద్యార్థినికి ట్యాబ్ ఇవ్వలేదని ఎంఈఓ తో తదితర సమస్యలతో ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ భాస్కర్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ కు 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని హాస్టల్లో ఉన్న సమస్యలన్నిటిని వారం రోజులోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ఆగమేఘాలమీద హాస్టల్లోని గదులన్నింటికీ బలుపులను ఎంఈఓ శ్రీనివాస్ భాస్కర్ సమకూర్చారు. అక్కడికక్కడే ప్లంబింగ్ వ్యక్తితో మాట్లాడి అన్ని కొళాయిలలో నీరు సక్రమంగా వచ్చేలా చూడాలని మాట్లాడారు. మెనూ ప్రకారం వంటను రుచికరంగా వండి విద్యార్థులకు వడ్డించేలా చూడాలని వార్డెన్ వినోదకు సూచించారు. వారానికి ఒకరోజు ఉదయం రాత్రి పూట తనిఖీ చేయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు ఆదేశించారు. ఏపీ మోడల్ స్కూల్ కు డే వాచ్మెన్ లేరని ప్రిన్సిపాల్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ భాస్కర్, వార్డెన్ వినోద,ప్రిన్సిపల్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిఎస్పి జెండా ఎగరవేస్తాం

### – జిల్లా అధ్యక్షులు కొల్ల కుంట నాగరాజు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : బీఎస్పీ హిందూపురం నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆ బాద్ పేటలోని బిఎస్పి కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ జోన్ ఇంచార్జ్ శ్రీరాములు, బిఎస్పి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట వడ్డే నాగరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా నియోజకవర్గ ఉపాధ్యక్షులు సుబ్బరాయప్ప అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పార్టీని పటిష్టపరచడానికి నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని, నియోజకవర్గ కమిటీలు, బూత్ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమిపాలన, ప్రతిక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రెండు కూడా బహుజనుల సంక్షేమం విస్మరించి ఆ పార్టీ ల అధినేతలు వారి వారసులు సంపన్నులు అవుతున్నారే తప్ప, బహుజనులు అయిన ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీలకు కేవలం ఆకర్షణియమైన పథకాలు ఆశ చూపి మోసాలు చేసి అధికారంలో కి రావడానికి ఆ రెండు పార్టీలు నువ్వా నేనా అని పోటీ పడి మతతత్వ బిజెపితో పొత్తులు కుదుర్చుకునే ఈ రెండు పార్టీలు రాష్ట్రం అభివృద్ధి చేసినది ఏమీ లేదని, రాష్ట్రంలో



కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి అయిన ప్రజలు ఎవరు సుభిక్షంగా లేరని నాయకులు వారి స్వప్రయోజనాలు కోసమే పాటు పడుతున్నారనీ పేర్కొన్నారు. ఇకనైనా బహుజనులు మేల్కొని రాజ్యాధికారం దిశగా పయనించాలని కార్యకర్తలకు సూచించారు. బిఎస్పి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అందరూ ఐక్యమై రాజ్యాధికార పోరాటం కొనసాగించి రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బీఎస్పీ విజయం సాధించే విధంగా పయనించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మౌలాలి, నాగరాజు, తిరుమలేష్, వెంకటరాముడు, గంగాధరప్ప, రామాంజనప్ప, నారాయణప్ప, సురేష్, శంషాద్, పల్లా నరసింహులు, సుబ్బన్న, రమేష్, చంద్రశేఖర్, , గంగయ్య పాల్గొన్నారు.

## డిమాండ్ల పరిష్కారం అయ్యే వరకు సమ్మె ఆగదు

### – ఏపీ ఎంఈడబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జ్యోతిబసు



రాయదుర్గం, మేజర్ న్యూస్: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు గత ఐదు రోజులు నుండి కొనసాగిస్తున్న సమ్మె ఆగదని ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి ఎస్. జ్యోతిబసు, మున్సిపల్ ఇజనీరింగ్ విభాగం జిల్లా కన్వీనర్ ముత్యాల రావు స్పష్టం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం కొనసాగిన సమ్మెలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్యకార్మికులు పాత మున్సిపల్ కార్యాలయం నుండి వినాయక కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవ హారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు రోజులుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం సానుభూతి మాటలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటాన్ని ఆపే ప్రశక్తే లేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి, మల్లేష్, తిప్పేరుద్ర, రాము, నరసింహులు, మైలారి, రమేష్, బసవరాజు పాల్గొన్నారు.

## మున్సిపల్ రంగంలో పనిచేసే కార్మికులందరికీ రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలి

### – మంత్రి నారాయణ కు ఏఐటీయూసీ నాయకుల విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మున్సిపల్ రంగంలో పనిచేసే కార్మికులందరికీ రూ.26 వేలు వేతనం ఇవ్వాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏఐటియుసి నాయకులు కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి జే రాజారెడ్డి మాట్లాడుతూమున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు పోయిన ప్రభుత్వం చాలా అన్యాయం చేసింది,ఒకే రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు వేరు వేరుగా ఇవ్వడం వలన ఇంజనీరింగ్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి రూ. 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్ రాజేష్ గౌడ్, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వికె కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు వేణుగోపాల్ ,నాగరాజ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు (సిఐటియు) ఆధ్వర్యంలో మూడవ రోజు సమ్మె కార్యక్రమం అర్ధనగ్న ప్రదర్శనతో ఇందిరా పార్క నుండి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించి మోకాళ్లపై మొహరించి నిరసన వ్యక్తం చేశారు. పురవీధుల గుండా ర్యాలీ ప్రదర్శనలు చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట శిబిరం వరకు ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజినీరింగ్ కోవిడ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని జీవో నెంబర్ 36 వేతనాలు ఇవ్వాలని కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని గత 17 రోజులు సమ్మె కాలపు జీవోలు విడుదల చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి ఉపాధ్యక్షులు కే మల్లికార్జున, పి జగదీష్, ఏ ఆనంద్, డి రామచంద్ర, కే గురునాథ్, నారాయణ మూర్తి, శంకర, రంగనాథ్, కవితమ్మ, సుబ్బలమ్మ, మహేశ్వరమ్మ, జయమ్మ, శాంతమ్మ, కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భోజన ప్యాకెట్లు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :రేమ చర్చ్ పాస్టర్ వి.మనషే ఆధ్వర్యంలో పి.సునీల్ ఫ్రాన్సిస్ రెండవ కుమారుడు పి.అనిల్ 2వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగుల సహాయకులకు అన్నదానం నిర్వహించారు. కుమారుడి జ్ఞాపకార్ధంగా పేదలకు ఆకలి తీర్చాలని ఉద్దేశంతో అన్నదానం నిర్వహించడం అభినందనీయమని వి.మనషే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.సునీల్ ఫ్రాన్సిస్, పి.అన్నమ్మ , పి.ఝాన్సీ, కెవిన్ పాల్గొన్నారు.

## మహిళలకు నిరంతర రక్షణ శక్తి యాప్
### - సీఐ శివ రాముడు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆధునిక సాంకేతిక శక్తి ద్వారా మహిళలకు నిరంత రక్షణ, భద్రత లభిస్తుందని ముదిగుబ్బ పట్టణ సీఐ శివరాముడు తెలిపారు. శుక్రవారం మహిళల సంరక్షణ, శక్తి యాప్ ప్రాధాన్యతపై స్థానిక ప్రభుత్వబాలికోన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శివ రాముడు మాట్లాడుతూ నిరంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, తక్షణ రక్షణ, భద్రత కోసం ప్రభుత్వం శక్తి యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా శక్తి యాప్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే చిన్నారులు, మహిళలు ఎదుర్కొనే సమస్యల పైన, సైబర్ నేరాల పైన, లైంగిక దాడులు, చిన్నారుల పట్ల అగాంతకులు ప్రవర్తించే తీరును గుర్తించడానికి గుడ్డు టచ్ పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు ఎటువంటి సమస్య ఎదురైనా ఆందోళన చెంద క ధైర్యంగా సమస్యను పోలీసులకు, తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, ఎంఈఓ రమణప్ప, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శాకాంబరి అలంకారంతో ప్రత్యేక పూజలు...



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలో ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో ఒకటైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఆలయ అర్చకులు శాఖంబరి అవతారం అలంకరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శన భాగ్యం కోసం ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు ఫల పుష్ప తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించిన శాకాంబరి అవతారం వీక్షించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్‌ని గుర్తించాలి
## - రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అహుడా పరిధిలో ల్యాండ్ బ్యాంక్ ని గుర్తించాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని ఎన్ఐసి భవనంలో నగర పాలక సంస్థ, అహుడా, పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్ లతో కలిసి మంత్రి డా.పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డా.పి.నారాయణ మాట్లాడు తూ జిల్లాలోని మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. అహుడా పరిధిలో అవసరమైన ల్యాండ్ బ్యాంక్ ని ఎక్కువగా గుర్తించాలని ఆదేశించారు. ఎంఐజీ లేఔట్స్ ను అభివృద్ధి చేసి ప్రజలకు ప్లాట్లను కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. అహుడా పరిధిలో అవసరమైన మరింత ల్యాండ్ బ్యాంక్ ను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో కాపు, బీసీ భవన్ ల కోసం భూకేటాయింపు చేపడతామన్నారు. శనివారం అహుడ పరిధిలో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కాపు భవన్, బిసి భవన్, ఇండోర్ స్టేడియంలో మరమ్మత్తులు, మున్సిపల్ పార్కులలో నూతన జిమ్ పరికరాలు మరియు ఉన్నవాటికి మరమత్తులు, నగరంలో పెరుగుతున్న జనాభా కోసం సిటీ సర్వీస్ బస్సులు ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఒక అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరారు. అర్బన్ నియోజకవర్గంలోని (133 ఎస్ ఎల్ ఎఫ్ ) మహిళా సంఘాల పక్కా భవనాలకు అవసరమైన స్థలము కేటాయించాలని కోరారు.

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ తమ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, ఎస్సీ కాలనీలలో అభివృద్ధి పనుల కోసం 50 లక్షల రూపాయలను మంజూరు చేయాలని, వాల్మీకి భవానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ మాట్లాడుతూ అహుడా పరిధిలోని ఎంఐజీ లేఔట్స్ లలో అభివృద్ధి పనులు చేపట్టాలని, మడకశిర ఎంఐజీ లేఔట్ ని అభివృద్ధి చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, నగరపాలక సంస్థ ఈఈ షాకిర్, టిడ్కో ఈఈ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో శు క్రవారం కర్ణాటక నుండి మడకశిర మీదుగా తుమా కూరు కు లారీలో తరలిస్తున్న 430 బస్తాల అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ ఎస్ఐ జమాల్ భాష తెలిపారు. ఈ సందర్భంగా అక్రమంగా రేషన్ తరలిస్తున్న బియ్యం లారీని సీజ్ చేసి లారీ యజమాని పై కేసు నమోదు చేశామన్నారు. బియ్యాన్ని స్థానిక పట్టణంలో ఉన్న గోదాముకు తరలించామని విజిలెన్స్ ఎస్సై జమల్ భాష తెలిపారు.

## ఆర్‌డిటి సేవలు కొనసాగించాలని జర్నలిస్టుల వినతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు జిల్లాలో కూడా అన్ని వర్గాల పేదలకు విస్తృతంగా, పారదర్శకంగా సేవలందిస్తున్న ఆర్డిటి సంస్థ సేవలు యధావిధిగా కొనసాగించాలని, శుక్రవారం మండల జర్నలిస్టులు ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైద్యం, విద్య, వ్యవసాయం, గృహాలుతోపాటు అనేక అభివృద్ధి సేవలు అందిస్తున్న ఆర్ డి టి సంస్థ ఎఫ్ సి ఆర్ఏ అకౌంట్ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం, పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, షాజహాన్ భాష, వసంతం భుజంగరావు, రంగప్ప, గోపీనాథ్ రెడ్డి, శ్రీనివాసులు, ఫిరోజ్, మౌలా, ఫయాజ్, పచ్చర్ల ఆంజనేయులు నాయుడు, మహబూబ్ బాషా, ఆనంద్, నర్సింలు, అంజి, మురళి, తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రం లో మండలంలోని వివిధ పాఠశాలల పని చేస్తూ బదిలీపై వెళ్లిన 23 మంది ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగరాజు నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా బదిలీపై వెళ్లిన పాఠశాల లో కూడా విధి నిర్వహణలో సక్రమంగా పని చేసే మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు.



## బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి సన్మానం



పరిగి మేజర్ న్యూస్: మండలం లోని శాసనకోట పంచాయ తీలో సచివాలయము నందు విధులు నిర్వహిస్తూ ఎనిమిది మంది బదిలీపై వెళుతున్న పలువురు సిబ్బందిని పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమానికి పరిగి ఎంపీడీవో రెడ్డప్ప సర్పంచ్ మాలతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు సంవత్సరాలు సచివాలయం ఏర్పాటు చేసినప్పటి నుండి ఇక్కడే విధులు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకం వచ్చినా శాసనకోట పంచాయతీ ప్రజలకు తెలియజేస్తూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎలాంటి మచ్చ రానివ్వకుండా అన్ని రకాలుగా సేవలందించిన సచివాలయం సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎక్కడున్నా ప్రజలకు మీరు మరిన్ని సేవల అందించి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నామని తెలిపారు.

## తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా భుక్యా చంద్రకళ



తనకల్లు, మేజర్ న్యూస్ : తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గేమే నాయక్ తండా పంచాయతీ తొలిసే నాయక్ తండా కి చెందిన భూక్య చంద్రకళ నియమించడంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు.నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ భూక్య చంద్రకళ మాట్లాడుతూ తనకు సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు, తెలుగుదేశం మండల నాయకులకు, జనసేన పార్టీ నాయకులకు.. ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.తనపై మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : రాచాను పల్లికు చెందిన రామప్ప (47)కాలు ఆరోగ్యం బాగోలేక కుళ్ళిపోవడంతో జీవితం పై విరక్తి చెంది నేడు విష ద్రావణం మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల ఫిర్యాదుతో రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు బాడీని పోస్టుమార్టం అనంతపురం ఆసుపత్రికి పంపించారు. కాలు ఆరోగ్యం బాగాలేక పూర్తిగా కూలిపోవడంతో చాలా రోజులుగా ఇబ్బంది పడుతున్నాడని చాలా రోజులుగా ఆవేదన చెందుతూ ఉన్నట్లు బంధువులు తెలియజేశారు.

## గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సమస్యలుపై రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రికి వినతి



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పర్యటన విచ్చేసిన రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కి గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల జేఏసీ అనంతపురం జిల్లా తరుపున గౌరవ మున్సిపల్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. అలాగే మంత్రి కి మన ప్రధాన సమస్యలు అయినటువంటి గ్రామ వార్డు సచివాల ఉద్యోగులందరికీ వెంటనే ప్రమోషన్ కల్పించి అర్హులైన వారందరికీ సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ఏర్పాటు చేయాలని కొంతమందికి 32,000 పైగా 34,000లకు పైగా బేసిక్ నిర్ణయించి మిగతా ఉద్యోగులకి... కేవలం రెండు ఇంక్రిమెంట్లతో ఇక బేసిక్ ప్రమోషన్ కూర్పో పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని దాని ద్వారా ఉద్యోగులు చాలా వరకు నష్టపోతారని ఒకే డీఎస్సీ ద్వారా నియమితులైనటువంటి గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులందరికీ ఒకే రకమైన బేసిక్ పే ప్రధానంగా సీనియర్ అసిస్టెంట్ చే నిర్ణ యించాలని మంత్రి కి వివరించడం జరిగింది మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సానుకూలంగా స్పందిస్తూ మీ యొక్క ప్రమోషన్ ఫైల్ల మీద సంతకం చేయడం జరిగిందని... తదుపరి జరగబోయే క్యాబినెట్ సమావేశంలో కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అనంతపుర జిల్లా జేఏసీ తరపున సుధాకర్, లక్ష్మీనారాయణ,ముత్యాలు రాజు, వరప్రసాద్, మల్లికార్జున, శివ శంకర్, రామకృష్ణ,మహేష్ నాయక్,సిరాల చంద్ర, వీరనరప్ప వినయ్, నరేష్, రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు

## బిసి గురుకుల పాఠశాలలో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా కన్వీనర్ అస్రత్ వలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని నార్పల, డి హీరేహాళ్, గోనబావి, కుందుర్పి, కొనకొండ్లలోని మహాత్మ జ్యోతిబా పూలే (బిసి) గురుకుల పాఠశాలలో 5,6,7,8,9 తరగతులలో బాల, బాలికలకు మిగులు సీట్లకు ఈనెల 19 నుండి 20 లోపల అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కన్వీనర్, కొనకొండ్ల పాఠశాల ప్రిన్సిపల్ అష్రత్ వలి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదో తరగతిలో ఖాళీ సీట్ల ప్రవేశాలకు ఇటీవల జరిగిన ఎంట్రన్స్ పరీక్షలో మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 23న కొనకొండ్ల పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించి విద్యార్థుల మార్కులు, రోస్టర్ వారిగా భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఐదు పాఠశాలల్లో తరగతుల వారిగా.... క్యాస్ట్ ల వారీగా మిగులు సీట్ల వివరాలు, దరఖాస్తు చేసుకోవడానికి పూర్తి సమాచారం కోసం జిల్లా బీసీ గురుకులాల కన్వీనర్ సెల్ నెం. 9866559653, 9908755127 కు సంప్రదించాలని తెలిపారు.

## మోడల్ కాలనీ లో ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ఉచిత వైద్య సేవలు

హిందూపురం మేజర్ న్యూస్: ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో స్థానిక పట్టణంలోని 12 వ వార్డు మోడల్ కాలనీ లో శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామాంజనేయులు, యూనిట్ ఇంచార్జ్ మురళీ దేశాయి, 12వ వార్డు ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి గంగాధర్, బూత్ ఇంచార్జి లోకేష్, అస్లాం భాష , అక్కులప్ప , వలి , నాగలక్ష్మమ్మ , అయూబ్ , మహబూబ్ భాష, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

### - రాష్ట్ర మున్సిపల్ పరిపాలన - పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో లెగసీ డంపులను అన్నింటిని క్లియర్ చేస్తామని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురంలోని గుత్తి రోడ్ లో ఉన్న లెగసీ డంపింగ్ యార్డ్ వద్ద ప్రాసెసింగ్ యూనిట్ (రూ.12.217 కోట్లతో అనంతపురము క్లస్టర్ లో సున్నా అవశేషాలతో బయో-రెమిడియేషన్ బయో మైనింగ్ ద్వారా వారసత్వ వ్యర్థ భూముల పునరుద్ధరణ కార్యక్రమం)ను అనంతపురం నగరపాలక సంస్థలో రూ. 1 కోటి 70 లక్షల సాధారణ నిధులతో రోడ్లు, కాలువల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాలను స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ లతో కలసి రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు ప్రారంభించి, లెగసీ డంప్ యార్డ్ ప్రాసెసింగ్ ను పరిశీలించారు. అంతకుముందు డంపింగ్ యార్డ్ లో మంత్రి మొక్కలు నాటారు. అనంతపురము జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని, వాళ్లు రోజుకు 6000 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అనంతపురం డంపింగ్ యార్డ్ లో 1.65 లక్షల టన్నుల చెత్త మిగిలిపోయింది.. రోజుకు 4 నుంచి 6 వేల టన్నుల చొప్పున చెత్తను తొలగిస్తామన్నారు. వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా అనంతపురం జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. రాబోయే రోజుల్లో 12.3 ఎకరాల



డంపింగ్ యార్డ్ ను మంచి పార్కుగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూలి విదేశీ తరహాలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను తీసుకొస్తున్నామన్నారు. నగరంలో 7 డివిజన్లకు సంబంధించిన డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. వైసిపి నాయకులు 3.30 లక్షల టన్నుల చెత్త తరలిస్తామని అవినీతికి పాల్పడ్డారని, 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించబోతు న్నామన్నారు. గతంలో 30 కోట్లు విడుదల చేయగా.. 4కోట్ల రూపాయల పనులు మాత్రమే చేశారని, మిగిలిన 26 కోట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన అనంతపురం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, అహుడా ఛైర్మన్ టి.సి.వరుణ్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్ రెడ్డి, ఈఈ ఆదినారాయణ, డిప్యూటీ కమిషనర్ పావని, మున్సిపల్ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని నాగులగుడ్డం తాండాను అభివృద్ధి చేసి తీరుతామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజా ప్రతినిధులు మరియు మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు, ఎంపీడీఓ భాస్కర్ , తహశీల్దార్ శేషారెడ్డి,నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ,మండల కన్వీనర్ గుత్తా ఆదినా రాయణ,సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు,సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీ నారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ నాగులగుడ్డం తాండాను జిల్లాలోని మొదటి స్థాయిగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఎస్టీ కాలనీలు,గిరిజన,తాండా ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. గ్రామానికి అవసరమైన అన్ని పనుల కోసం మౌళిక సదుపాయాల కోసం ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో తాండాని మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని తెలియజేశారు.గ్రామంలో ఇప్పటికే అవసరమైన 79



కుటుంబాలకు ఇంటిపట్టాలు మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. గ్రామానికి 24గంటలు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలను మోడల్ ప్రైమరీ గా చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ కృష్ణజ్యోతి,హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఏపీఓ భాగ్యలక్ష్మి,ఈసీ దామోదర్ ,విద్యుత్ శాఖ ఏడీఈ రఘు,ఏంఈఓ నరసింహారాజు,ఏపియం ఈశ్వరయ్య,తరిమెల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ నాయక్ ,ఎస్ఐ విజయ్ కుమార్ , సీనియర్ నాయకులు మారుతీ నాయుడు,సి.వెంకటేష్ ,చెరువు ఆయకట్టు ఛైర్మన్ బోయ సత్యనారాయణ,టిడిపి నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ,మాజీ జెడ్పీటీసీ శాలిని దొర,బండి పరుశురామ్ ,కాయల రమణయ్య,దాల్ వీరా,తరిమెల పుల్లయ్య పాల్గొన్నారు.

## హెచ్ఎన్ఎస్ఎస్ పనులు వేగవంతం చేయండి..

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్.

పుట్టపర్తి, మేజర్ న్యూస్: హెచ్ఎన్ఎస్ఎస్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో హెచ్ఎన్ఎస్ఎస్ పనులపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ పనులు మూడు ఏజెన్సీలకు అప్పగించడం జరిగిందన్నారు. 216 కిలోమీటర్ నుండి 340 కిలోమీటర్ వరకు ఆర్వీఆర్ ఏజెన్సీకి , 340 కిలోమీటర్ నుండి 400/ 500 కిలోమీటర్ వరకు బిఎస్ఆర్ ఏజెన్సీకి, 0/0 కిలోమీటర్ నుండి 75 కిలోమీటర్ వరకు పిబిసి( పుంగనూరు బ్రాంచ్ కెనాల్) ఎస్సార్ కన్స్ట్రక్షన్ ఏజెన్సీకి అప్పగించడం జరిగిందన్నారు. టన్నల్ మట్టి పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేస్తామని కలెక్టర్ కు నివేదించారు. లైనింగ్ వర్క్స్ టన్నల్ తో పాటు బెడ్ వరకు ఆగస్టు 20వ తేదీ లోపు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ కు సంబంధించి భూ సేకరణపై సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, కరెంటు పోల్స్ షిఫ్టింగ్ పై కూడా చర్యలుతీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ రాజా స్వరూప్ కుమార్, ఏఈలు మురళి , శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు శెట్టి, ఏజెన్సీలు ఆర్వీఆర్ ఏజెన్సీ రఘురాం రాజు, కృష్ణయ్య, సార్ ఏజెన్సీ పూర్ణ ప్రసాద్, పాటిల్, వెంకట్రావు, ఎస్సార్ కంపెనీ మహేందర్ రెడ్డి, హెచ్ఎన ఎస్ఎస్ భూ సేకరణ ఇంతియాజ్ భాష పాల్గొన్నారు.



# డైలీవేజ్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

**వేతనం పెంచాలని కోరుతూ విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్లిన డైలీవేజ్ పారిశుద్ధ్య కార్మికులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక మున్సిపల్ ఆఫీసునందు డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులు విధులను తిరస్కరించి శిబిరం ఏర్పాటు చేసి, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో పాటు సమ్మెలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ జె వి రమణ, కో కన్వీనర్ టి, అయూబ్ ఖాన్, శ్రీ సత్య సాయి వాటర్ వర్క్స్ జిల్లా అధ్యక్షులు నరేష్ పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎం బాబు, లక్ష్మీ ఓబులేసు, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొగ్గు నాగరాజు, జయ మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ పరిధిలో కరోనా సమయంలో తీసుకున్నటువంటి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రోజువారి వేతనం పెంచాలని మున్సిపల్ కమిషనర్ కి, మున్సిపల్ చైర్మన్ కి, గత ఐదు నెలలుగా వినతి పత్రాలు ఇస్తున్నా, ఇంతవరకు వేతనాలు పెంచకపోవడంతో కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు, గత 5 సం.రాలుగా నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు, గ్యాస్ రేట్లు, ఇంటి అద్దెలు, ఒకటికి నాలుగింతలు పెరిగినప్పటికీ కార్మికుల వేతనాలు పెంచకపోవడం చాలా దుర్మార్గామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కానీ, ప్రభుత్వ అధికారులు కానీ ఇప్పటివరకు వారికి కనీస వేతనం అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని మండిపడ్డారు. పట్టణ జనాభా ప్రతిపాదికన 400 మంది కార్మికులు ఉండవలసిన ధర్మవరం మున్సిపాలిటీలో కేవలం 253 మంది కార్మికులతోనే పని చేయించుకుంటూ వారిపైన పని భారం మోపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అదేవిధంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు నేటితో 23 రోజులకు చేరుకుంది, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు, అమలు చేయాలని, అదేవిధంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అనారోగ్య కారణాల వలన చనిపోయిన వారి కుటుంబాలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల నేతలతో చర్చలుజరిపి, కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ రెగ్యులర్ కార్మికులు, మున్సిపల్ రెగ్యులర్ పారిశుద్ధ కార్మికులు అదేవిధంగా ఆప్కాస్ కార్మికులు మద్దతుతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘంల నాయకులు అనిల్, వెంకట రాముడు, బి ప్రసాద్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహంలో తాగునీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన బాలికలు**





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని కేజీబీవీ టైప్ 4 బాలికల వసతి గృహంలో బాలికలకు తాగునీటి సమస్య ఏర్పడడంతో ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో 24 గంటలు గడవకముందే తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. మోటర్ రిపేర్ రావడంతో బాలికలకు నీటి సమస్య ఏర్పడిందని వెంటనే నీటి ట్యాంకర్ ఏర్పాటు చేయడంతో పాటు బోరు,మోటర్ మరమ్మతులు కూడా చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. చిన్నపాటి సమస్యలను కూడా సోషల్ మీడియాలో వైరల్ చేయడం కొంత మందికి అలవాటైపోయిందని అన్నారు. ఈ పద్ధతిని మార్చుకుని,నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంని ఎమ్మెల్యే తెలియజేశారు.గత దశాబ్ద కాలంనుంచి శింగనమల మండలంలో బాలికలకు వసతిగృహం లేకుండా ఇబ్బందులు పడుతుంటే అప్పుడు ఈ సోషల్ మీడియా వీరులు ఎమి చేస్తున్నారని మండిపడ్డారు.శింగనమల మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంను తన బాధ్యతగా చూసుకుంటానని ఎమ్మెల్యే హామినిచ్చారు.నీటి సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి బాలికలు మరియు సిబ్బంది ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

# సమస్యల పరిష్కార వేదిక విద్యుత్ అదాలత్

**-రిటైర్డ్ జడ్జి వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి**

తాడిపత్రి, మేజర్ న్యూస్: విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక విద్యుత్ అదాలత్ అని రిటైర్డ్ జడ్జి వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు వారి విద్యుత్ సమస్యలను తెలుపుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన మంచి పరిష్కార వేదిక విద్యుత్ తదాలత్ అన్నారు. ఇక్కడ ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే వారికి న్యాయం చేస్తామన్నారు. విద్యుత్ అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. వినియోగదారులతో మర్యాదగా మెలగాలన్నారు. వినియోగదారులు కూడా అధికారులపై నిరాధారమైన ఆరోపణలు చేయరాదన్నారు. నిరాధార ఆరోపణలు అని తేలితే ఫిర్యాదుదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల సమమయంలో తనిఖీ అధికారులు ఇష్టానుసారం కేసులు రాయకుండా నిబంధనల మేరకే వ్యవహరించాలన్నారు.ఈ సందర్భంగా తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని రూరల్, టౌన్, యాడికి, ఎల్లనూరు పుట్లూరు, పప్పూరు మండలాలకు సంబంధించి 9 మంది విద్యుత్ వినియోగదారులు వారి ఫిర్యాదులను రాతపూర్వకంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ జి. మధు కుమార్, స్వతంత్ర సభ్యులు డబ్ల్యు. విజయలక్ష్మి,డి ఈ ప్రభాకర్ రావు, ఎడిసి వసంతయ్య,ఏఏవో నరసప్ప , సబ్ డివిజన్ పరిధిలో ఏఈలు పాల్గొన్నారు.



## సిమెంట్ రోడ్ ఏర్పాటు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గత కొంతకాలంగా పరిష్కారం కానీ సిమెంట్ రోడ్ ఎట్టకేలకు వేయడం జరిగింది. బస్టాండ్ సమీపంలోని గంగిరెడ్డి వీధిలో కొంత మేర రోడ్డు వేయకుండా ఉండడంతో ఆ వీధిలోని సుమారు 30 కుటుంబాలకు నడవడానికి ఇబ్బంది ఉండడంతో ఈ సమస్యను తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు ఉమర్ ఖాన్ కు తెలపగా అయన మంత్రి సవితమ్మ, స్థానిక సర్పంచ్ సరోజ నాగేనాయక్ సహకారం సిమెంట్ రోడ్డు వేసి సమస్యను పరిష్కరించడం జరిగింది. దీంతో ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిమ్మకాయ అలంకరణలో పెద్దమ్మ తల్లి దర్శనం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని సాలే వీధిలో వెలసిన పెద్దమ్మ తల్లికి ఆలయ అర్చకులు వెంకటేష్ శర్మ అమ్మవారికి పంచామృతాలతో, విశేష మంగళ ద్రవ్యాలతో అభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నిమ్మకాయలతో కూడిన ప్రత్యేక అలంకరణ గావించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. ఉభయ దాతలుగా ఈ కార్యక్రమానికి బుగ్గ వంశస్థులు వ్యవహరించడం జరిగిందని తెలిపారు. తదుపరి మహిళలు లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## రైతు డ్రిప్ పరికరాలు చోరీ

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పచ్చారు మేకల పల్లి గ్రామానికి చెందిన రైతు గొర్తి శ్రీనివాసులకు సంబంధించిన బిందు సేద్య పరికరాలను దొంగలు చోరీ చేసినట్లు తెలిపారు. కొత్త బిందు సేద్య పరికరాలతో పాటు పాత డ్రిప్ పరికరాలు దాదాపు 12 ఎకరాల విస్తీర్ణంలోని వాటిని దొంగలు దొంగిలించినట్లు ఆయన అన్నారు. సుమారు లక్ష రూపాయలు వీటి విలువ ఉంటుందని ఆయన తెలిపారు. పొలము దుక్కి దున్ని విత్తనంవిత్తి పంటలను వ్యాధుల బారిన పడకుండా ఒకవైపు క్రిమిసంహారక మందులను పిచికారి చేస్తూ, మరోవైపు బలాన్ని ఇచ్చే ఎరువులను చల్లుతూ, పంటలను సంరక్షించుకుంటూ చేతికి వచ్చిన పంట మార్కెట్లకు పంపించి విక్రయించే వరకు రైతు అలుపెరగని పోరాటం చేయాల్సిందే, ఇంత చేస్తే లాభము దేవుడెరుగు పంటకు పెట్టిన పెట్టుబడి రావడం కూడా చాలా కష్టంగా ఉందని స్థానిక రైతులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులలో తరచుగా బిందు సేద్య పరికరాలు చోరీకి గురైతుండడం రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారు.

## కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అమలు చేయాలి..

**అర్హత గల ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి..**

**జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా.. సంఘీభావం తెలిపిన పలు ఉపాధ్యాయ సంఘాలు**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ ఒకటికి ముందే నోటిఫికేషన్ వెలువడి పరిపాలన ఇతరత్రా కారణాలవల్ల సిపిఎస్ అమలు తేదీ 2004 సెప్టెంబర్ 1 తర్వాత విధులలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం విలువరించిన మెమో 57ను అమలు చేయాలని జిల్లా ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓ పి ఎస్ తమ హక్కు అని.. ప్రభుత్వం స్పందించి అర్హులైన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. భారతదేశంలోని గోవా కర్ణాటక మహారాష్ట్ర పంజాబ్ హర్యానా చత్తీస్గడ్ ఢిల్లీ గుజరాత్ మధ్యప్రదేశ్ ఉత్తరాఖండ్ ఒడిస్సా అస్సాం రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం విలువరించిన మేము 57ను అమలు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించిందన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా మెమో 57ను అమలు చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఫోరం నాయకులు మధు ప్రసాద్, మారుతి ప్రసాద్, నాగభూషణ, శ్రీనివాసులు, సాయినాథ్ రెడ్డి,కట్టయ్య, ప్రసన్నలక్ష్మి, వరదరాజులు, ఎర్రిస్వామి, ఆదినారాయణ, నాగేంద్ర, రామ్మూర్తి,సుదర్శన్,చంద్ర, రాజశేఖర్, హాజీవలి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. మద్దతుగా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, పురుషోత్తం ఏపిటిఎఫ్ నాయకులు పాపిరెడ్డి, వెంకటేష్, సిరాజ్, యుటిఎఫ్ గోవిందులు, సుధాకర్, లింగమయ్య, ఎస్ టి యు రమణారెడ్డి, రామాంజనేయులు, ఆప్టా వెంకటరత్నం, గోపాల్ రెడ్డి, వైయస్సార్ టిఎఫ్ నాగిరెడ్డి, ఎస్ ఎల్ టి ఏ శివానందరెడ్డి, ఆపస్ ఎర్రిస్వామి, సురేష్, పి ఆర్ టి యు పురుషోత్తం రెడ్డి, పండిత పరిషత్ హనుమేష్, జి యు ఎస్ రవీంద్ర నాయక్, ఫోర్టో చైర్మన్ శ్రీనివాస్, పి ఇ టి, పిడి అసోసియేషన్ అక్కులప్ప, సిపిఎస్ రామన్న పాల్గొని డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్రమేమో 57 ద్వారా పాత ఫించను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## టారో పంప్స్, మోటార్‌తో ఉపయోగాలెన్నో..

కదిరి, మేజర్ న్యూస్ : గత 70 సంవత్సరాలుగా గృహ, పారిశ్రా మిక రంగాలతో పాటు వ్యవసాయ రంగానికి టెక్స్ మో ఇండస్ట్రీస్ వారి టారో పంప్స్ వారి మోటార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు చిత్తూరు బ్రాంచ్ మేనేజర్ రాజేష్, కోయంబత్తూర్ సర్వీస్ టీం జగదీషన్ లు పేర్కొన్నారు. స్థానిక దత్త ఫంక్షన్ హాల్లో స్థానిక టెక్స్ మో టారో డీలర్ కోటా కళ్యాణ్,దత్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెకానిక్ ల అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ అవగాహన సదస్సులో మోటార్ జీవితకాలం పెంచడానికి మనం తీసుకోవలసిన జాగ్రత్తలు, నాణ్యతకు, మన్నికకు టారో పంపులు ప్రసిద్ధ న్నారు. 1956లో టెక్స్మో ఇండస్ట్రీస్ స్థాపించారని, ఎంతో మంది రైతులు, గృహ వినియోగం కి టారో మోటార్ నీటిని సమర్థవంతంగా అందించడమే కాకుండా సాంకేతికత, నాణ్యత, సేవ ద్వారా శ్రేష్ఠత", తక్కువ విద్యుత్ వినియోగాన్ని కల్గి ఉంటాయన్నారు. ముఖ్యంగా 2 సంవత్సరాల వారంటీ నీ కలిగి ఉంటాయని తెలియ జేశారు. దేశవ్యాప్తంగా ఈ కంపెనీ ఎన్నో బ్రాంచ్ లను కలిగి ఉందని, 2 వేల మంది దాకా డీలర్లు ఉన్నారని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో కదిరి డివిజన్ పరిధిలోని మెకానిక్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి శుక్రవారం హైదరాబాద్ పట్టణవా సులు స్వామి వారికి శాలువా కప్పి, పూలమా లలు వేసి ఘనంగా సన్మానించారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికి వాస్తు సమస్య పరిష్కారానికి తగిన సలహాలు, సూచనలు అందిస్తూ, కచ్చితమైన వాస్తును ప్రజలకు సేవలను అందిస్తూ, ప్రతినెల మూడవ తేదీన ప్రజలకు ఆశ్రమంలో ఉచిత వాస్తు సలహాలను, సూచనలను అందించడమే కాకుండా ఆశ్రమంలో నిత్య అన్నదానం వంటి సమాజ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామికి హైదరాబాద్ వాసులు సన్మానించడం పట్ల భక్తాదులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కామ్రేడ్ వీరన్న వర్ధంతి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో కామ్రేడ్ వీరన్న గారి 8వ వర్ధంతి శు క్రవారం రోజున వీరన్న గారి స్తూపం దగ్గర సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దస్తగిరి మరియు కామ్రేడ్ వీరన్న కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి రైతు సంఘం మండల అధ్యక్షులు మద్దిలేటి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరన్న గారి భార్య అరుణమ్మ మాట్లాడుతూ వీరన్న తన జీవితం మొత్తం దళిత ఉద్యమాలకు ,ప్రజా ఉద్యమాలు చేసినాడు సిపిఎం పార్టీకి ఆయన లేని లోటు అని వారు సందర్భంగా కొనియాడారు భవిష్యత్తులో వీరన్న ఆశయాల సాధన కోసం కుటుంబ సభ్యులుగా కృషి చేస్తామని ఆమె సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు దస్తగిరి రైతు సంఘం మండల అధ్యక్షులుమద్దిలేటి చేనేత సంఘం మండల అధ్యక్షులు సత్యనారాయణ ఆవాస్ కమిటీ మండల కార్యదర్శి మహమ్మద్ రఫీ చేనేత సంఘం నాయకులు హరి గోపాలు. గొడ్డలి రాయుడు మరియు వీరన్న కుమారులు సూర్య ప్రకాష్ కుటుంబ సభ్యులు, పెద్ద సుంకన్న, సుజాత,బేబీ, పాల్గొన్నారు

## అన్నం పరబ్రహ్మ స్వరూపం..

### – నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లుఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మల మురళి అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు రాజ్ కుమార్ సతీమణి అనిలా సంతోషంతో అన్నప్రసాద కార్యక్రమం చేయ డానికి సహకరించారన్నారు. ఇవాళ ఆసుపత్రి వద్ద 150 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లల ఆకలి తీర్చటానికి ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, రవికుమార్, శివయ్య, లక్ష్మీనారాయణ, మణిదీప్, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల జీతాల మంజూరులో జాప్యం తగదు

### – ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి



నంబుల పూలకుంట , మేజర్ న్యూస్: బదిలీలు పదోన్నతులు భాగంగా కొత్తగా మంజూరైన పోస్టుల్లో చేరిన ఉపాధ్యాయుల జీతాల మంజూరులో జాప్యం తగదు, వెంటనే జీతాలను మంజూరు చేయాలని ఎస్టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు, ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరణ చేసి మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను, అదనపు ఉపా ధ్యాయులను, ఉన్నతీకరణ చేసిన పాఠశాలలకు గ్రేడ్-2 హెచ్ఎంలను నియ మించారని, దీనిని సంఘ పక్షాన స్వాగ తిస్తున్నామని, కాని ఆయా స్థానాలలో కేటాయించిన ఉపా ధ్యాయులకు జూన్ నెల జీతాలు ఇంత వరకు మంజూరు చేయకపోవడం అన్యాయమన్నారు. కొత్తగా మంజూరైన పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతితో పాటు ఖజానా శాఖ పొజిషన్ ఐడీలు కేటాయిం చాలి, విద్య, ఖజానా శాఖల మధ్య సమన్వ యలోపంతో ఈరోజు వరకు ప్రక్రియ పూర్తి కాని నేపథ్యం. ఇప్పటికే ఉపాధ్యా యులు జూన్ నెల జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. కొత్తగా క్రియేట్ చేసిన పోస్టుల వివరాలను ఖజానా శాఖకు తెలియపరిచిన ఎడల అందుకు అనుగుణంగా ట్రెజరీ శాఖ కొత్తగా పాఠశాలలో నియమితులైన టీచర్లకు పొజిషన్ ఐడీలు కేటాయించి జీతాలు చేయాల్సి ఉందన్నారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపంతో ఉపాధ్యాయులకు జీతాలందని దుస్థితిని విమర్శించారు. సమన్వయ లోపం శాపంగా ఉన్న నేపథ్యంలో వెంటనే మంజూరైన పోస్టులకు పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి జూన్, జూలై నెల జీతాలు తక్షణం మంజూరయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని తెలిపారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్ మాట్లాడుతూ 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, పాఠశాల స్థాయిలో బోధనేతర పనులు రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, పెండింగ్ డిఎ లను , 30 శాతం మధ్యంత రభృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు తిరుమల ప్రసాద్, కార్యదర్శి రమేష్, ప్రధానోపాధ్యాయులు శాంతమ్మ, గంగయ్య, రాజశేఖర్, సాంబ శివారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, చిన్నోడు, శ్రీవాణి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## చోరీలలో కనిపించని రికవరీ..

# పోలీస్ స్టేషన్ల చుట్టూ బాధితుల ప్రదక్షిణ..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంతో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీలలో ఎటువంటి పురోగతి లభించకపోవడంతో బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. వివరాలలోకి వెళితే గత రెండు సంవత్సరాల కాలం నుంచి పుట్టపర్తి పట్టణ పరిసర ప్రాంతాల తో పాటు మామిళ్ళకుంట క్రాస్, కర్ణాటక నాగేపల్లి తదితర ప్రాంతాల లో కల గృహాలలో దోపిడీలు జరిగాయి. దుండగులు ఇళ్లల్లోకి ప్రవేశించి అందిన కాటికి బంగారం, వెండి తోపాటు నగదును దోచు కు వెళ్లారు. దోపిడీ జరిగిన వెంటనే బాధితులు పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ తో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదులు చేశారు. పుట్టపర్తి పట్టణంలోని ఆర్ వి జానకి రామయ్య కళ్యాణమండపం వెనుక వైపున కల దుకాణంలో ఉన్న గౌసియా అనే మహిళ నుంచి ద్విచక్ర వాహనంలో వచ్చిన దొంగలు బంగారు చైను లాక్కొని వెళ్లిపోయారు. ఈ ఘటనపై బాధితులు పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు 2023 జూలై 17వ తేదీ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎలాంటి రికవరీలు చేయకుండానే కేసును అటకెక్కించారు. ఈ కేసుకు సంబంధించి నిందితులను అప్పట్లో అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి ఇప్పటివరకు సదరు బంగారాన్ని రికవరీ చేయించలేదు. ఫలితంగా గత రెండు సంవత్సరాల నుంచి బాధితులు చోరీ అయిన బంగారం కోసం పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్పీ కార్యాలయం వరకు పలుమార్లు వెళ్లి విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిధంగా కర్ణాటక నాగేపల్లి సమీపంలోని సాయి సందీప్ విల్లా 2 లో గత ఏడాది ఆగస్టులో భారీ చోరీ జరిగింది. వ్యవసాయ అధికారి శ్రీవాణి ఇంటిలోకి ప్రవేశించిన దుండగులు తలుపులు పగలగొట్టి దాదాపు 37 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. ఘటనపై ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం లతో దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి గురైన బంగారం కోసం బాధితురాలి భర్త వ్యవసాయ అధికారి వెంకట బ్రహ్మం పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారు. తమ ఇంటిలో చోరీ జరిగి దాదాపు 11 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని, బంగారం రికవరీ జరగలేదని బాధితులు వాపోతున్నారు. విల్లాలో చోరీ జరిగిన సమయంలో విధులు నిర్వహించిన సెక్యూరిటీ సిబ్బందిని పోలీసులు ఎందుకు విచారణ చేయలేకపోతున్నారో అర్థం కావడం లేదని వెంకట బ్రహ్మం వా. ఇదిలా ఉండగా పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిళ్ళకుంట క్రాస్ సమీపంలో గల సాయిబాబా ఆలయం ప్రక్కన ఈ ఏడాది మే 3వ తేదీ రాజేష్ అనే వ్యక్తి ఇంటిలో దొంగతనం జరిగింది. శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పనిచేస్తున్న రాజేష్ ఇంటిలో దుండగులు చొరబడి 30 తులాల వెండితో పాటు జత బంగారు కమ్మలు, 50వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై బాధితుడు రాజేష్ పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. గత రెండు నెలల నుంచి తాను పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉన్నానని, తన ఇంటిలో జరిగిన చోరీ కేసులో ఇప్పటివరకు తనకు ఎలాంటి న్యాయం జరగలేదని బాధితుడు రాజేష్ పేర్కొన్నారు.

# విద్యాసంస్థల వద్ద 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధం



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద 100 మీటర్ల దూరంలో సిగరెట్ మరియు పొగాకు సంబంధిత ఉత్పత్తులు విక్రయించడం నిషేధించడమైనదని, అందుకోసం పోలీస్ అధికారులు పాఠశాలలు కళాశాలల సమీపంలో ఉన్న షాపులను తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వి.రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భం గా శుక్రవారం పోలీసు అధికారులు తనిఖీలు చేపట్టి తమ పరిధుల లోని ఆయా పాఠశాలు, కళాశాల, విద్యా సంస్థలను సందర్శించి 100 మీటర్లలోపు టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, ఖైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని షాప్ నిర్వాహకులకు తెలిపారు. విద్యాసంస్థల వద్ద నిబంధనలకు విరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న యజమానులకు (సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం), %జూగూగూ% యాక్టు ప్రకారం వీటిని విక్రయించరాదని షాప్ యజమానులకు తెలియజేశారు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఉద్దేశం చిన కార్యక్రమమని పోలీసు అధికారులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి యువతను పాడు చేసే మత్తు పదార్థాలు, అక్రమంగా పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు కలిగి ఉండి విక్రయాలు జరిపినా చట్టం ప్రకారం ఆ షాపులను సీజ్ చేసి, షాపు యజమానుల పై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## జిల్లాకు చేరిన 39,569 టీచర్స్ హ్యాండ్ బుక్స్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా 1729 ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లకు పంపిణీ చేసేందుకు అవసరమైన 39,569 హ్యాండ్ బుక్స్ అనంతపురం విద్యాశాఖ కార్యాలయానికి చేరాయి. అనంతపురం జిల్లా మండల విద్యాశాఖ కార్యాలయాలకు, టీచర్స్ హ్యాండ్ బుక్స్ ను జిల్లా విద్యాశాఖ ద్వారా పంపిణీ చేస్తూ డిసిఈబి సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసులు పర్యవేక్షిస్తున్నారు. టీచర్స్ హ్యాండ్ బుక్స్ ను ఒక సబ్జెక్టు కు 1 బుక్స్ చొప్పున ,ఎఫ్ పి ఎస్ 1 నుండి 2 తరగతిస్కూలుకు 6 , బిపిఎస్ స్కూలు ఒకటి నుంచి ఐదు తరగతులకు 18, హైస్కూల్ 6 నుంచి 10 వరకు హైస్కూల్ కు 33 , హైస్కూల్ 1 నుంచి 10 వరకు హైస్కూల్ కు 51 , జిల్లావ్యాప్తంగా పాఠశాలలకు టీచర్ హ్యాండ్ బుక్స్ ను పంపిణీ చేయడానికి మండల విద్యాశాఖ కార్యాలయాలకి పంపనున్నారు.

# సుపరిపాలన కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుదాం

- పార్టీ నాయకులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు
- సుపరిపాలన ఇన్చార్జ్ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పార్టీ సమావేశం
- 12 రోజులు మాత్రమే గడువు ఉందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- కెఎస్ఎస్ తరహాలోని సుపరిపాలనలో కూడా మనమే ముందుండాలన్న దగ్గుపాటి

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండే విధంగా పార్టీ నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. సూపరిపాలన ఇన్చార్జ్ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ, జిల్లా నగర కమిటీలు, క్లస్టర్ ఇన్చార్జిలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. అర్బన్ నియోజకవర్గంలో 91 వేల కుటుంబాలు ఉన్నాయని మనం ప్రతి కుటుంబాన్ని కలవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల నుంచి వేగం పుంజుకుందన్నారు. మరో 12 రోజులు మాత్రమే గడువు ఉందని ఖచ్చితంగా ప్రతి డివిజన్లోనూ నాయకులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గంలో 292 బూత్ లు ఉన్నాయని ప్రతిరోజు బూత్ లో కనీసం 40చేసినా మనం టార్గెట్ రీచ్ అవుతామని ఎమ్మెల్యే అన్నారు. కేఎస్ఎస్ లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం టాప్ ప్లేస్ లో ఉండేదని అదే తరహాలోనే సూపరిపాలన కార్యక్రమాన్ని కూడా



ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుతం నగరాభివృద్ధికి మంత్రి నారాయణ పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని సుపరిపాలనకు ఆయన ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న నేపథ్యంలో మనం మరింత కష్టపడి అనంతపురం నగరానికి నుంచి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణాలకు సంబంధించి కూడా మంత్రికి విజ్ఞప్తి చేశారు. సుపరిపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మంత్రి నారాయణ నాయకులకు సూచించారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ విస్తృతస్థాయి సమావేశం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని విరాట్ ప్యాలెస్ లో వైసీపీ హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ శ్రీమతి టియన్ దీపికమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రబాబు అంటేనే మోసం - రా కాలింగ్ మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు ను మించిన ఘనుడు ఎవరు లేరని, ఎన్ని కలలో (సూపర్-6) పథకాలు అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇవన్నీ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని, మహిళలకు రక్షణ కరువైందని, శాంతి భద్రతలను పూర్తిగా విస్మరించారని, వ్యవస్థను అడ్డు పెట్టుకొని వైసిపి నాయకులను, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ విషయానికి వస్తే.. బాధ్యత గల శాసన సభ్యుడిగా నిత్యం హిందూపురం ప్రజలకు అందుబాటులో ఉండాల్సింది పోయి..ఎక్కడో దేశ విదేశాల్లో షూటింగ్ లు చేసుకుంటూ చుట్టపు చూపుగా ప్రైవేట్ కార్యక్రమాలకు హిందూపురానికి వస్తున్నారని ధ్వజమెత్తారు..బాలయ్య అభివృద్ధి మీద దృష్టి పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ ఎస్ .రామకృష్ణారెడ్డి, మాజీ



మున్సిపల్ చైర్మన్ బలరాం రెడ్డి, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ జనరల్ సెక్రటరీ సురేష్ రెడ్డి, మరసలపల్లి అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గిరిధర్ రాజు, మాజీ ఎంపీపీ ఆన్సర్ అహ్మద్, సర్పంచులు సంధ్య, జయశంకర్ రెడ్డి, వీరప్ప, రంగప్ప, ఎంపిటిసి రఘునాథ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కవిత, షాకీర్, కవిత, ఆది నారాయణప్ప, మంజునాథ్ రెడ్డి, అనుబంధ సంఘాల నాయకులు కులశేఖర్ రెడ్డి, గిరీష్ రెడ్డి, మద్ది పి లక్ష్మీనారాయణ, దివాకర్ రెడ్డి, నాగిరెడ్డి, రంగారెడ్డి, ఫారూఖ్, రామచంద్ర రెడ్డి, జయ శేఖర్ రెడ్డి, అమర్నాథ్, చిన్నప్ప య్య, నారాయణ స్వామి, మరంపల్లి నారాయణస్వామి, సానె రంగారెడ్డి, నవీన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, శేషాద్రి రెడ్డి, జబిఉల్లా, గంగాధర్, లక్ష్మీనారాయణ, లక్ష్మీపతి రెడ్డి, అంజన రెడ్డి, నయీముల్లా, గజేంద్ర రెడ్డి, లీగల్ సెల్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ రామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.